RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



25 జూన్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:22

## పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదు..

## నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్






హైదరాబాద్ జూన్ 24 : ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

**పని చేయకపోతే డిమోషన్..**

అలాగే.. మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు. పదవులు వచ్చినవారు తెలంగాణ రాష్ట్రమంతా తిరగాలని ఆదేశించారు. పదవులు అడగటం తప్పు లేదు.. కానీ నిరసన హుందాగా ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా చేసి జాబితా సిద్ధం చేయాలని.. ముందు అందరికీ పని అప్పగించాలని ఆదేశించారు. పని చేసిన వాళ్లది ఒక జాబితా, పనిచేయని వాళ్లది మరో జాబితా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. ఇవాళ(మంగళవారం) గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. పని చేయకపోతే పక్కన పెట్టడంలో మొహమాటం అవసరం లేదని తేల్చిచెప్పారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**పదేళ్లు అధికారం మనదే...**

గతంలో తాను టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకోమంటే కొందరు నేతలు తీసుకోలేదని గుర్తుచేశారు. తాము సీనియర్లం, ఆ చిన్న బాధ్యత తీసుకోమని తనకు ఆ నేతలు చెప్పారని అన్నారు. ఆ రోజు బాధ్యత తీసుకున్ననాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ పదవులు ఇచ్చామని స్పష్టం చేశారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం అయితే పదవులు వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఇంకో నాలుగు సంవత్సరాలు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. త్వరలోనే మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 2029 ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీలో పనిచేయని వారిని పదవుల నుంచి తొలగించాలని ఆదేశించారు. తెలంగాణలో కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి రావాలంటే.. పార్టీ నేతల పనితీరుపైనే ఆధారపడి ఉందని తేల్చిచెప్పారు. పదేళ్లు అధికారం మనదేనని స్పష్టం చేశారు. పార్టీ పదవిని చిన్నచూపు చూస్తే వారికే నష్టమని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం జోడెద్దుల్లాలాగా పనిచేయాలని సూచించారు. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని అభివర్ణించారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లగలుగుతామని ఉద్ఘాటించారు. పార్టీ నిర్మాణంపైన టీపీసీసీ దృష్టి సారించాలని అన్నారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా పని చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

**నేతలు కలిసి పని చేయాలి..**

మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా నేతలు అందరూ కలిసి పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్లో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పని చేస్తేనే పదవులు వస్తాయని చెప్పారు. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి పదవులు ఇచ్చామని ఉద్ఘాటించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. మార్కెట్ కమిటీలు, టెంపుల్ కమిటీల వంటి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసుకోవాలని ఆదేశించారు.

పార్టీ నాయకులు క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు. మన ప్రభుత్వ%శీ% చాలా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఉద్ఘాటించారు. అనేక సామాజిక అంశాలను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో చాలా సవాళ్లు ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జమిలి ఎన్నికలు లాంటి అంశాలు మన ముందుకు రాబోతున్నాయని వెల్లడించారు. తాను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మహంకాళి బోనాలు...

### గత ఏడాది తప్పులు పునరావృతం కావొద్దని మంత్రి పొన్నం ఆదేశాలు



హైదరాబాద్, జూన్ 24, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ, స్థానికులు, భక్తుల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన నొక్కిచెప్పారు.జూలై 13, 14 తేదీలలో జరగనున్న ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఉదయం దేవాలయ ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆయా శాఖలు చేపడుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, వారికి ఆతిథ్యం ఇవ్వడంలో నగర ప్రజలు ఎప్పుడూ ముందుంటారని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని మంత్రి కోరారు.ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో, తలపై బోనాలతో అమ్మవారి దర్శనానికి వచ్చే మహిళా భక్తులకు ప్రాధాన్యతనిచ్చి, వారు త్వరగా దర్శనం చేసుకునేలా చూడాలని, వీఐపీలు సైతం ఇందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ఏడాది ఎదురైన చిన్న చిన్న సమస్యలను సమీక్షించుకొని, ఈసారి అలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ముఖ్యంగా దేవాలయం లోపల, వెలుపల విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. గోల్కొండ, బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, లాల్ దర్వాజ బోనాలతో పాటు నగరంలోని సుమారు 3000 దేవాలయాల వద్ద జాతరలను విజయవంతం చేసేందుకు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో అదనపు మంచినీటి సరఫరా చేయాలని జలమండలి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో పూర్తిగా సీసీ రోడ్లు, అవసరమైన చోట్ల బీటీ రోడ్లు నిర్మించాలని కోరారు. గతంలో ఇక్కడ పనిచేసి, అనుభవం ఉన్న పోలీస్ ఇన్ స్పెక్టర్లను నియమిస్తే బందోబస్తు ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా ఉంటాయని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో దేవదాయ శాఖ కమిషనర్ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ హరిచందన, జాయింట్ కమిషనర్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ అదనపు కమిషనర్ జోయల్ డేవిస్, డీసీపీ రష్మి పెరుమాళ్, డిప్యూటీ మేయర్ మోతె శోభన్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ చీర సుచిత్ర, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్,



జలమండలి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రాజకీయాలకు అతీతంగా బోనాలు**

**సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం**

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం సికింద్రాబాద్ ఆషాఢ బోనాల జాతర ఉత్సవాలు – 2025 పై హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత,స్థానిక కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్ ,మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి,కోట నీలిమ వివిధ విభాగాల అధికారులు,ముఖ్య నేతలు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చరిత్రాత్మకమైన మహిమ గల ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అమ్మవారి సేవ చేసుకుందామని అన్నారు.

ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన స్థానికులు సహకారం లేకపోతే విజయవంతం కాదు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఆలయ ఈవో నీ కోరుతున్న ఆలయం లోపల కేబుల్ వైర్ లు కొత్తవి వేసి ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు.

బాకికేడింగ్ జాలి ఏర్పాటు చేయాలి. ఆతిధ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికి తీసి పోరు. దేశ విదేశాల నుండి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిధ్యం ఇవ్వాలి. ఏ ఏ పండగలు ఆయా ఏరియాలలో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి..అవసరమైతే రెండు సార్లు ఇవ్వండి. హైదరాబాద్ మొత్తం ఒకే సారి అయితే కొంత ఇబ్బంది ఉంటుంది.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుంది..భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి..ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలి. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగింది. గోల్కొండ ,ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట , లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయి. జోగిని వాళ్ళకి ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. మాకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత..బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తె ఇబ్బందులు ఉండవని అన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలి. డెక్కన్ మానవ సేవ సమితి , ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయి. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో



## ఎన్నికల్లో గెలిచే దమ్ము లేకే ఫోన్ ట్యాపింగ్..

## బీఆర్ఎస్‌పై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్

హైదరాబాద్ జూన్ 24 : ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, ప్రేమేందర్ రెడ్డి వాంగ్మూలాలను ఇవాళ(మంగళవారం) సిట్ అధికారులు నమోదు చేశారు. 2023 నవంబర్ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీరిద్దరి ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 4వేల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు కనుక్కున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈటల స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి బాధితుడిని తనేనంటూ ఈటల ఆరోపించారు. తన కుటుంబ సభ్యులు, డ్రైవర్లు, గన్‌మెన్‌లు ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికతో పాటు అంతకుముందు, తర్వాత కూడా ఫోన్ ట్యాపింగ్‌కి గురైనట్లు సిట్ గుర్తించింది. అలాగే.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సిట్ అధికారులకి ఫిర్యాదు చేశారు. 2020 నుంచి 2024 వరకు తన ఫోన్ సంభాషణలను రహస్యంగా తెలుసుకున్నారని ఫిర్యాదులో మాధవరం కృష్ణారావు తెలిపారు. కుట్ర పూరితంగా కేసీఆర్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేసినట్లు సిట్‌కి తెలంగాణ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెజండ్ల కిషోర్ బాబు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారాలను సిట్ అధికారులకి కిషోర్ బాబు ఇచ్చారు.

ప్రజాబలం

25 జూన్ 2025 బుధవారం

# 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

## ఏడాదిన్నరలో 3 లక్షల పెట్టుబడులు

హైదరాబాద్, జూన్ 24, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించబోతున్న ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ఫ్రెంచ్ కంపెనీలను ప్రోత్సహించాలని 'ఇండో ? ఫ్రెంచ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ(ఇఫ్కీ)' ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం నాడు ఇఫ్కీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలతలు, ప్రభుత్వం తరపున అందిస్తున్న ప్రోత్సాహకాలను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలనే దూరదృష్టితోనే సీఎం రేవంత్ రెడ్డి పీపీపీ విధానంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోంది. ఇది కేవలం ఒక నగరం కాదు. రాష్ట్ర భవిష్యత్తు. అంతర్జాతీయ భాగస్వామ్యంతో ఫ్యూచర్ సిటీని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నదే మా సంకల్పం' అని వివరించారు. 'ఏడాదిన్నర వ్యవధిలోనే కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు రూ.3 లక్షల కోట్ల పెట్టబడులు తెచ్చాం. గతేడాది హైదరాబాద్ లో 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనం. పరిశ్రమలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతిభ గల మానవ వనరులకు మన వద్ద కొరత లేదు. మరింత వేగంగా, పారదర్శకంగా అనుమతులిచ్చేందుకు టీజీ ? ఐపాస్ ను ఏఐతో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం' అని చెప్పారు.'ఏరో స్పేస్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ లాంటి రంగాల్లో పలు ఫ్రెంచ్ కంపెనీలు ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయి. సనోఫి, మోనిన్, డసాల్ట్, టెలీ పర్ ఫార్మెన్స్, సఫ్రాన్, క్యాప్ జెమినీ, ఓపెల్లా హెల్త్ కేర్ లాంటి దిగ్గజ సంస్థలు తమ కార్యకలాపాలను రాష్ట్రంలో నిర్వహిస్తున్నాయి. ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, ఆగ్రో ఇన్నోవేషన్, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, ఫ్యూచర్ రెడీ ఎడ్యుకేషన్, సస్టైనబుల్ మ్యానుఫాక్చరింగ్ తదితర రంగాల్లో అవకాశాలున్నాయి. దీన్ని ఫ్రాన్స్ పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని' అని ఇఫ్కీ ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు.'తెలంగాణ ? ఫ్రెంచ్' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇఫ్కీ నుంచి యోహాన్ సామ్యూల్, ప్రియాంక్ ప్రకాష్, నకుల్ దల్వాలా, మోనిన్, ఓపెల్లా హెల్త్ కేర్, సనోఫీ ఇండియా, టెలిపర్ ఫార్మెన్స్, వార్ ఎలక్ట్రోకెమ్ ప్రైవేట్ లిమిటెడ్, సఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా, జీగ్లర్ ఏరోస్పేస్ తదితర పలు ఫ్రెంచ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్షన్నర కోట్ల పెట్టుబడులు పెడతాం

ముంబై, జూన్ 24, (న్యూస్ పల్స్) అదానీ గ్రూప్ వ్యాపారాలలో కొత్త రికార్డులు సృష్టించబోతోందని, ఇప్పటివరకూ పెట్టుబడులలో ఉన్నఅన్ని రికార్డులను కొట్టబోతోందని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ 2025 వార్షిక సాధారణ సమావేశంలో తెలిపారు. " రాబోయే ఐదు సంవత్సరాలలో మేము సంవత్సరానికి 15-20 బిలియన్ డాలర్ల పెట్టుబడి (షుమారు లక్షన్నర కోట్ల రూపాయలు) పెట్టాలని భావిస్తున్నాము. ఇవి కేవలం మా గ్రూప్‌లో పెట్టుబడులు మాత్రమే కాదు, భారతదేశ మౌలిక సదుపాయాల కల్పనలో అవకాశాల పరంపరను సృష్టించడం.. అని ఆయన అన్నారు.గ్రూప్ స్థాయిలో, అదానీ హోల్డింగ్స్ ఆదాయం 7 శాతం పెరిగింది, అయితే ఇఃమెఆం 8.2 శాతం పెరిగింది. నికర రుణ-బినీ-ఇఃమెఆం నిష్పత్తి 2.6లీ వద్ద ఆరోగ్యంగా ఉంది. మొత్తం ఆదాయం రూ. 2,71,664 కోట్లుగా ఉంది, సర్దుబాటు చేసిన ఇఃమెఆం రూ. 89,806 కోట్లుగా ఉందని ఛైర్మన్ ఒఉఓలో తెలిపారు.అదానీ గ్రూప్ ఆరోగ్య సంరక్షణ, విద్యా వ్యాప్తికి చేస్తున్న కృషి గురించి మాట్లాడుతూ, " సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం, నా 60వ పుట్టినరోజున, నా కుటుంబం భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు నైపుణ్యాభివృద్ధిని పునర్నిర్వచించడానికి రూ. 60,000 కోట్లు వాగ్దానం చేసింది. అదానీ హెల్త్‌కేర్ టెంపుల్స్ మా మొదటి ప్రధాన అడుగు - ప్రపంచ స్థాయి, అందుబాటు ధరలో, వైద్య కళాశాలలు, పరిశోధనా కేంద్రాలు మరియు వెల్నెస్ స్పేస్‌లతో అహ్మదాబాద్ మరియు ముంబైలలో 1,000 పడకల క్యాంపస్‌లు అన్నీ కలిపి ఉన్నాయి. భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉన్న, ఒఎ- ఆధారిత, రోగి-మొదటి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను రూపొందించడానికి మాయో క్లినిక్ మాకు మార్గదర్శకంగా ఉంది." అని అన్నారు.

'మేము నమ్మకాన్ని కలిగిస్తున్నాము'

"మేము కాంక్రీటు వేయడం లేదు. మేము నమ్మకాన్ని కలిగిస్తున్నాము - ఆశయాలను మోసుకెళ్ళే రహదారులు, ఆశను రవాణా చేసే పోర్టులు, భవిష్యత్తును వెలిగించే గ్రిడ్‌లు. చరిత్ర మనల్ని గుర్తుంచుకోవాల్సింది..- మన బ్యాలెన్స్ షీట్ పరిమాణంలో కాదు.. జాతి నిర్మాణం కోసం ఏం చేశాం అని గుర్తుంచుకోవాలి. . మనం ప్రవేశించిన మార్కెట్‌లు కాదు.. మనం ఎదుర్కొని మరింత బలపడిన సంక్షోభాలను గుర్తుచుంకోవాలి. ఎందుకంటే అంతా బాగున్న వెలుతురులో నడిపించడం సులభం, కానీ నిజమైన నాయకత్వం సంక్షోభంలో నుంచే పుడుతుంది.." అని ఆయన అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న యువతకు సాధికారత కల్పించే లక్ష్యంతో ముంద్రాలో ప్రపంచ స్థాయి నైపుణ్య విశ్వవిద్యాలయం, ఫినిషింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేయడానికి గ్రూప్ రూ. 2,000 కోట్లు పెట్టుబడి పెడుతుందని అదానీ ప్రకటించారు. "ఎక్సలెన్స్ పాఠశాలలు, గ్లోబల్ సర్టిఫికేషన్‌లు మరియు ఐఇఖా సింగపూర్ మరియు ఎఉఅఉ వంటి సంస్థలతో భాగస్వామ్యం ద్వారా, మేము పరిశ్రమకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని సృష్టించడంపై దృష్టి సారించాము" అని ఛైర్మన్ పేర్కొన్నారు.అదానీ రిసోర్స్ 30శాతం వృద్ధి రేటు నమోదు చేస్తోందని... 47 మిలియన్ టన్నుల కోల్, ఐరన్ ఓర్ ఉత్పత్తి చేశామని.. 410 టన్నుల కార్గో హ్యాండ్లింగ్‌తో అదానీ పోర్ట్స్ దేశంలో ఏ ప్రైవేట్ పోర్ట్ చేయలేనంత చేస్తోందని.. 100 బిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి ద్వారా అదానీ ఇంతవరకూ ఏ ప్రైవేట్ సెక్టార్ కంపెనీ సాధించని ఫీట్ సాధించిందన్నారు.

# గోషామహల్ నియోజకవర్గం లోని ఎల్క్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్ లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.






**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ తరపున నియోజకవర్గం లోని టీ యస్పి డీ సి ఎల్ ఎలక్ట్రిక్ సబ్ డివిజన్ ల లోని పరిధిలోని ట్రాన్స్ఫార్మర్ ల వద్ద ఫెన్సింగ్ ఏర్పటు చేసి ప్రజలు, పశువుల లకు ప్రమాదం జరగకుండా, తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ దయానంద్ గుప్త ఎమ్ ఎల్ సి కి తెలియ చేసిన వెంటనే వారు చైర్మన్ అండ్ మేనేజయింగ్ డైరెక్టర్ టి ఎస్ పి డీ సి ఎల్ గారికి మరియు డివిజనల్ ఇంజనీర్ బేగంబజార్ సర్కిల్ వారికీ లేఖలు వ్రాయడం జరిగింది. వాటిని సంబంధిత అధికారులకు అందించి తగు చర్యలు తీసుకొని మానవ ప్రాణాలకు రక్షణ కలిగించాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనీయర్ నాయకులు డాక్టర్ శ్రీనివాస్ వంజరి ,చేతన్, హారిక, విజయలక్ష్మి, రాధా కృష్ణ, సురేష్, కామాలుద్దిమ్, తయాభ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేయమన్నారు...

హైదరాబాద్, జూన్ 24, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎవరి ఆదేశాల మేరకు ఫోన్లను ట్యాపింగ్ చేశారో స్పష్టం చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి నేడు సిట్ ముందు హాజరై ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.అనంతరం ఈటల మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, గతంలో తన ఫోన్‌ను అనేక సందర్భాల్లో ట్యాప్ చేశారని ఆరోపించారు. "నేను హుజూరాబాద్‌లో పోటీ చేసినప్పుడు, 2023లో గజ్వేల్‌లో ఎన్నికల బరిలో నిలిచినప్పుడు అత్యంత దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్‌ను ట్యాప్ చేశారు. అంతేకాకుండా, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మేం ఎవరితో సంభాషిస్తున్నాం, ఎలాంటి వ్యూహాలు రచిస్తున్నామనేది కూడా ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణలను సైతం కాల్ డేటాలో పొందుపరిచారు. ధైర్యంగా ఎదుర్కోలేనివారే ఇలాంటి చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడతారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభాకర్ రావు నియామకంపై కూడా ఈటల రాజేందర్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. "ప్రభాకర్ రావు ఐపీఎస్ అధికారి కాకపోయినా, నిబంధనలకు విరుద్ధంగా ఆయనను ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. ఒక విశ్రాంత అధికారిని కీలకమైన పదవిలో అక్రమంగా కొనసాగించారు. మార్గదర్శకాలన్నింటినీ తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటిది. ఈ వ్యవహారంలో కేవలం రాజకీయ నాయకులే కాకుండా, జడ్జిలు, మంత్రులు, పార్టీల ముఖ్య నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు" అని ఆయన ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో ఇంటెలిజెన్స్ విభాగం మొత్తం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే నడిచిందని ఈటల విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నియమించిన కమిటీ ఇచ్చిన నివేదికను ఇప్పటికీ ప్రభుత్వం బయటపెట్టకపోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. "ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి దాదాపు ఏడాదిన్నర కావస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు లాలూచీ పడకపోతే, ఈ విచారణ నివేదికలను ఎందుకు వెల్లడించడం లేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

# శాంతికి శరణ్యం ప్రజాస్వామ్యమే

శాంతి, సమభావం, సమిష్టి క్షేమమే ఆధునిక ప్రజాస్వామ్య యుగధర్మమని శ్రీశ్రీ పదేపదే వక్కాణించాడు. ప్రజాస్వామ్య పరిపాలనకు ఇదే గీటురాయిగా భావించాలని ఆ మహాకవి తీర్మానించాడు. మనం 21వ శతాబ్దంలో జీవిస్తున్నాం. 20వ శతాబ్దంలో రెండు ప్రపంచ యుద్ధాలను విశ్వమానవాళి చవి చూసింది. మొదటి ప్రపంచయుద్ధ కాలం 1914-19. రెండవ ప్రపంచ యుద్ధ కాలం 1939-44. ఈ రెండు ప్రపంచయుద్ధాల్లో కోట్లాది మంది చనిపోయారు. మరికొన్ని కోట్లమంది క్షతగాత్రులయ్యారు. 1945 అగస్టు 6, 9 తేదీల్లో జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి ప్రజానీకంపై అమెరికా కురిపించిన ఆటంబాంబుల విషమ ఫలితాలను ఆ దేశం నేటికీ అనుభవిస్తూనే ఉన్నది.అయినా కొందరు దేశాధి నేతలు (పాలకులు) ఇప్పటికీ కళ్లు తెరవక, చరిత్ర గుణపాఠాలు నేర్వక, ఆధిపత్య స్వార్థంతో, జాత్యాహంకారంతో, మతోన్మాదంతో యుద్ధాలకు తెగబడుతూనే ఉన్నారు. తానుపట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టు మూర?ంగా వ్యవహరిస్తున్నారు. ఏకపక్షంగా యుద్ధ దాడులు చేస్తూ ఆయా దేశాలను లొంగదీసు కోవాలని చూస్తున్నారు. అక్కడి దేశవనరులు, సహజ సంపద, గనులు, చమురులను కొల్లగొట్టాలని పన్నాగాలు పన్ను తున్నారు. ఆ కారణంతో ఆ దేశ ప్రజలను నయాబానిసలుగా మార్చడం లేదా పొరుగుదేశాలకు కాందిశీకులుగా తరిమిగొట్టే నరరూప రాక్షసులుగా మారుతున్నారు. వీరు ప్రజల ప్రాణాలకు వీసమెత్తు విలువ నీయరు. కరడుగట్టిన అమానుషత్వమే వీరి నరనరాన జీర్ణించుకు పోయినట్టున్నది. పైపై రూపాలేమైనా కావచ్చుగానీ, కామ్రేడ్ లెనిన్ చెప్పినట్లు అంతిమంగా ఇవి సామ్రాజ్యవాద మార్కెట్ దోపిడీకై సాగే యుద్ధాలని మనం మరువకూడదు. ఇజ్రాయిల్- పాలస్తీనా (గాజా)పై యుద్ధదాడి చేస్తూనే ఇప్పుడు తాజాగా మరల ఇరాన్‌తో యుద్ధపోరుకు తలబడింది. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరిట ఇజ్రాయిల్ అతిదుర్మార్గంగా ఇరాన్‌లో చొరబడి యురేనియం శుద్ధి కేంద్రాలను ధ్వంసం చేస్తున్నది. అణుబాంబు తయారీకి ఇరాన్ అన్ని ఏర్పాట్లు చేసుకున్నదని, ఆ ముప్పునుండి తప్పిం చుకునేందునే తాము ముందస్తు దాడికి దిగామని ఇజ్రాయిల్ నేత నెతన్యాహు అంటున్నాడు. ఇరాన్ నేత ఖొమైనీ అంతమైతేనే యుద్ధానికి ముగింపు అని వాదిస్తున్నాడు. 'ఖొమైనీని మేం ఇప్పుడే చంపం. ఆయన ఎక్కడ దాక్కున్నాడో ఆ జాడ మాకు తెలుసు. అసలే మాకు ఓపిక తక్కువ. త్వరగా భేషరతుగా ఇరాన్ లొంగిపోతే మంచిది' అని ట్రంప్ తన వాచాల త్వాన్ని ప్రదర్శిస్తున్నాడు. అంతే కాదు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను తక్షణమే ప్రజలు ఖాళీ చేయాలని హుకుం జారీ చేస్తున్నాడు. గాజా మాదిరి ఇరాన్‌ను కూడా ధ్వంసం చేసి చేజిక్కుంచు కోవాలనేది ట్రంప్ కుట్రగా కనపడుతున్నది. అయితే ఈ యుద్ధం ఎంత కాలం సాగుతుంది? ఎంత విధ్వంసం జరుగుతుంది? ఎన్ని ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా గాలిలో కలసిపోతాయి? ఈ యుద్ధం పశ్చిమాసియా అంతా వ్యాపించి, కడకు మరో ప్రపంచయుద్ధానికి దారితీస్తుందా..? అనేదే యావత్ మానవాళి ముందున్న ప్రశ్న. ట్రంప్ రెండో రాకడ అనంతరం యుద్ధజ్వాలలు ఎగిసేగిసి పడుతున్నాయి. తన జోక్యంతోనే శాంతి లభిస్తుంది అని ట్రంప్ ఎన్ని ప్రగల్బాలు పలికినా రష్యా ఉక్రెయిన్ యుద్ధం అంతం కాలేదు. గాజా సమూల ధ్వంసం వరకూ ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతూనే ఉంటాయని ఆదేశ నేత నెతన్యాహూ ప్రకటిస్తునే ఉన్నాడు. ట్రంప్ కూడా తన టూరిజం, రిసార్టుల వ్యాపారం కోసం గాజా వాసులను ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయమని బెదిరి స్తున్నాడు.ఐక్యరాజ్యసమితి శాంతి నియమాలు, అంతర్జాతీయ కోర్టు నిబంధనలను వీరిరువురూ అసలు లెక్కజేయటం లేదు. భారత్- పాక్ మధ్య జరిగిన యుద్ధం తనవల్లే ఆగిందని ట్రంప్ ఒక పక్క చెప్తూనే మరో పక్క ఉగ్రవాద చర్యలకు ఊతం ఇస్తున్నాడు. ఇప్పుడు ఇరాన్‌పై ఇజ్రాయిల్ కాలుదువ్వడానికి కారకుడ య్యాడు. ట్రంప్ అమానుష, నీతి బాహ్య చర్యలకు వ్యతిరేకంగా, సొంత దేశం అమెరికాలోనే లక్షలాది మంది ప్రజలకు 'నో-కెంగ్' ఉద్యమం పేరిట రోడ్ల మీదకు వస్తున్న విషయం తెలిసిందే. అయితే మన భారత దేశం తొలి నుండి శాంతి కాముకదేశం. సత్యం %-% అహింసల ప్రాతిపదికపై వెలసిల్లిన గౌతమ బుద్ధుని త్రిరత్నాలు దేశగతిని మార్చాయంటే అతిశయోక్తి కాదు. బుద్ధం శరణం గచ్ఛామి! సంఘం శరణం గచ్ఛామి! ధర్మం శరణం గచ్ఛామి శాంతి ఫరిడవిల్లడానికి కారణభూతమవు తున్నాయి. సంపూర్ణ వికాసం కోసం బౌద్ధం, శ్రమైక జీవనం కోసం సంఘం, పరస్పర శాంతి-సహకారం కోసం ధర్మం ప్రతి వ్యక్తికి అవసరం. ఈ మార్గంలోనే గ్రామాలు, నగరాలు, రాజ్యాలు, దేశాలు ప్రగతి పథంలో సాగుతున్నాయి. ప్రజాస్వామ్యానికి ఇదే ప్రాతిపదిక. ప్రజాస్వామ్యంలో చర్చలు ఉంటాయి. ఎదుటివారిని అర్థం చేసుకోవాలనే సంస్కారం ఉంటుంది. నాతో పాటు అందరూ సమానమే అన్ని స్పృహ ఉంటుంది. ఇచ్చిపుచ్చు కునే గౌరవ మర్యాదలు ఉంటాయి. ఇలాంటి చోట ఆధిపత్యానికి అహం కారానికి తావే ఉండదు. ఉమ్మడి శ్రేయస్కరమే తప్ప రెండో మాటకు స్థానమే ఉండదు. ఇవన్నీ మన జీవన శైలిలో నిబిడీకృ తమై ఉన్నాయి. బౌద్ధాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించిన ఆశోకుని ధర్మచక్రాన్ని మనం మన జాతీయ పతాకంలో కేంద్ర స్థానంలో నిలుపు కున్నాము. చక్రంలోని 24 ఆకులు (రేఖలు) 24 గంటలకు సంకేతంగా నిరంతరం ధర్మపథంలో సాగాలని బోధిస్తున్నాయి. రెండవ ప్రపంచయుద్ధానంతరం ప్రపంచశాంతి కోసం ప్రప్రథమంగా 1949 ఏప్రిల్‌లో పారిస్‌లోనూ, ప్రాగ్‌లోనూ మహాసభలు జరిగాయి. 72 దేశాల నుండి రెండు వేలకు పైగా ప్రతినిధులు హాజరయ్యారు. సమస్త దేశాల ప్రయోజనాలను రక్షించి సుస్థిర శాంతి స్థాపనే ప్రపంచ శాంతి సమితి లక్ష్యం అని ఉద్ఘాటించారు. 'మానవాళికి నేడు శాంతి అత్యంత ముఖ్యమై నది. శాంతి సాధనలో మనమంతా, సహచరులం' అని అప్పటి మన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తెలిపారు. 'మారణా యుధాలను మనం నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం ఉత్తమం' అని జాన్.ఎఫ్. కెన్నడీ అదే సందర్భంలో అన్నారు. ఈ మాటలు చాలా విలువైనవి, ఆచరించదగ్గవి. ఆ తర్వాత మన దేశం అలీన దేశాల కూటమి స్థాపనకు, సారథ్యానికి కీలక భూమిక పోషించిన విషయం తెలిసిందే. 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్తాన్‌తో యుద్ధం చేయాల్సి వచ్చునపుడు యావత్ దేశం రాజకీయా లకు అతీతంగా ఒక్కటిగా నిలిచింది. అలాగే ఇటీవల పహల్గాంలో ఉగ్రవాద దాడులకు వ్యతిరేకంగా సాగిన ఆపరేషన్ సిందూర్ చర్యలకు దేశం ఒక్కటిగా మద్దతు తెలిపింది. విపక్షాలకు చెందిన శశిథరూర్, కనిమొళి, జాన్‌బ్రిటాస్, అసదుద్దీన్ ఒవైసీ వంటి వారు విదేశీ వేదికలపై పాక్ ఉగ్రవాదాన్ని నిర్ద్వంద్వంగా ఎండగట్టారు. మన వైఖరి విస్పష్టంగా తెలిపారు. భారతీయుల శాంతి కాముకత విశ్వ వాప్తంగా మరోసారి వెల్లడైంది. 'భిన్నత్వంలో ఏకత్వమే మా బలం' అని భారత్ సగర్వంగా చాటగలిగింది. అయితే యుద్ధోన్మాద, ఉగ్రవాద మూలాలు తెలుసుకుని చైతన్యంతో వ్యవహరించడం సర్వదా శ్రేయస్కరం. పాకిస్తాన్ ఉగ్రవాదానికి అమెరికా ఊతం ఇస్తున్నట్టు తెలుస్తూనే ఉన్నది. ఈ ఉగ్రవాదం మత పరిధిని దాటి అమెరికాకు లంగిపోతున్నది. అమెరికా కూడా స్వీయ ప్రయోజనానికి ఉగ్రవాదాన్ని వాడుకుంటున్నది. చాలా ఉగ్రవాద సంస్థల మూలాలు మతోన్మాద గర్భంలో పురుడు పోసుకుం టాయి. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి పుట్టిన వికృత కవలపిల్లలే ముస్లిం మతోన్మాదం - హిందు మతోన్మాదం అన్నది చరిత్ర కారుల వర్ణన. ద్విజాతి సిద్ధాంతాన్ని ఒకవైపు జిన్నా, మరోవైపు సావర్కర్ వంటి వారు బలపరచడంలో మన దేశం రెండు ముక్కలై లక్షలాదిమంది మృతదేహాల మధ్యన మనకు స్వాతంత్ర్యం లభించింది. అనంతరం హిందూ-ముస్లిం భారు భారు అని పిలుపునిచ్చిన మహాత్మాగాంధీ కూడా హిందూ మతోన్మాది గాడ్సే చేతిలో హతమ్వడం జగద్విదితం. యుద్ధోన్మాదం, మతోన్మాదం, ఉగ్రవాద హింసోన్మాదం ఇవి ఏవైనా ప్రజల ప్రాణాలను చాలా సులభంగా బలికొనేవే. ఆధిపత్య అహంకార పడగనీడలో ఇవి నిత్యం బుసకొడుతూనే ఉంటాయి. దీనికి విరుగుడు సత్యాహింసలతో కూడిన నిజమైన ప్రజాస్వామ్య మార్గమే శరణ్యమని మరోసారి మననం చేసుకోక తప్పదు.

# అంధులను అక్కున చేర్చుకుందాం !

కొందరు అభాగ్యులు వినికిడి సమస్యలతో పాటు దృష్టి దోషాలను కూడా కలిగి ఉంటారు. ఇలాంటి చెవిటి-అంధుల పట్ల పౌర సమాజం సానుకూలంగా స్పందించాలనే అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 22 జూన్ నుంచి 28 జూన్ వరకు "చెవిటి-అంధుల అవగాహన వారం (డెఫ్-బ్లైండ్ అవేర్‌నెస్ వీక్)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచవ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా బధిర-అంధులు ఉన్నట్లు అంచనా. ప్రఖ్యాత చెవిటి -అంధురాలు హెలెన్ కెల్లర్ జన్మదినం 27 జూన్ కూడా ఈ వారోత్సవాల్లో రావడం ప్రత్యేకం సందర్భంగా తీసుకోవాలి. చెవిటి-అంధులను అక్కున చేర్చుకోవడం, వారి హక్కుల హననాన్ని వ్యతిరేకించడం, ఆ వర్గాలకు అన్ని అవకాశాలు కల్పించడం, కెల్లర్ రచనలను చదవడం, హెలెన్ జీవితం నుంచి ప్రేరణ పొందడం లాంటివి నిత్యం జరగాలి. బధిర-అంధులకు ప్రేరణగా నిలుస్తున్న హెలెన్ కెల్లర్ ఒక చురుకైన, ఆకర్షణీయమైన వక్త, ప్రఖ్యాత రచయిత, అంగవైకల్య వర్గాల పక్షపాతి, వారి అభ్యున్నతికి జీవితాన్ని అర్పించిన త్యాగశీలి. అత్యంత ప్రభావం కలిగించే ఉపన్యాసాలు, ప్రేరణ నింపే రచనలు, అంగవైకల్యం కలిగిన వర్గాల పక్షాన నిలవడం లాంటి పలు సద్గుణాలు కలిగిన హెలెన్ కెల్లర్ 27 జూన్ 1880న అమెరికాకు చెందిన అలబామాలో జన్మించారు. తన 19వ నెలలోనే వినికిడితో పాటు కంటి చూపును కోల్పోయిన చిన్నారి కెల్లర్ నిరుత్సాహపడకుండా తన జీవిత పోరాటాన్ని కొనసాగించింది. తన గురువు అన్నే సుల్లివన్ సహాయంతో చదువులతో పాటు ఆత్మ-ఆవిష్కరణను కొనసాగించింది. విద్యను కొనసాగిస్తూ బి. ఏ ఆర్ట్స్ డిగ్రీ పొందిన తొలి బధిర-అంధురాలిగా రికార్డు నెలకొల్పింది. పలు ప్రేరణాత్మక పుస్తకాలు రచించిన హెలెన్ కెల్లర్ తన ఆత్మకథను "ది స్టోరీ ఆఫ్ మై లైఫ్" అనే పేరుతో రాయడం, అది బహుళ ప్రచారం పొందడం జరిగింది. చెవిటి-అంధురాలైనప్పటికీ కెల్లర్ దాదాపు 35 దేశాలు తిరిగి తన ప్రసంగాలను కొనసాగించడం, వికలాంగులకు దారి దీపంగా నిలవడం జరిగింది. చేతి వేళ్ల సైగల భాష, పెదవుల కదలికల చేతులతో స్పృశిస్తూ అర్థం చేసుకోవడం, ఫింగర్-స్పెల్లింగ్ బ్రెయిలీ లిపి లోతులు నేర్చుకొని తన సత్తా చాటుతూ పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు, గౌరవాలు పొందారు. దివ్యాంగుల సంక్షేమానికిభారీగా నిధులను సేకరించింది. 30 జూన్ 1925న అంతర్జాతీయ లయన్స్ సంస్థలో పాల్గొని మాట్లాడుతూ అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలని, "అంధత్వ నివారణ భటులు (నైట్స్ ఆఫ్ బ్లైండ్)"గా నిలవాలని కోరారు. కెల్లర్ పుట్టిన రోజు 27 జూన్‌న "హెలెన్ కెల్లర్ డే"గా పాటించడం జరుగుతున్నది. తన గురువు సుల్లివెన్ చనిపోవడంతో ఒంటరితనాన్ని గడిపి హెలెన్ కెల్లర్ 01 జూన్ 1968న తుదిశ్వాస విడిచింది. చెవిటి-అంధుల అవగాహన వారంలో భాగంగా పౌర సమాజం తమ సమయాన్ని కేటాయిస్తూ, సంపదను వెచ్చిస్తూ, మేధను ఉపయోగిస్తూ వికలాంగుల చీకటి జీవితాల్లో వెలుగులు నింపే చర్యలకు పూనుకోవాలి. ఈ వారోత్సవాల్లో పలు వికలాంగుల విజయ గాథలు వినిపించడం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ప్రచార మాధ్యమాల్లో ప్రచారం నిర్వహించడం, మూఢ విశ్వాసాలను మట్టు పెట్టడం, అందరినీ కలుపుకొని అభివృద్ధి బాటన నడవడం లాంటివి ఏర్పాటు చేయాలి. చెవిటి వారిని, అంధులను అక్కున చేర్చుకోవడం మరువరాదు. సూర్యున్ని చూసే వారికి తన నీడ కనిపించదని నమ్మిన కెల్లర్ జీవితం ప్రేరణాత్మకం, అనుసరణీయం, అభినందనీయం.

# బీసీ రిజర్వేషన్లపై భిన్నస్వరాలు

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య నిర్మాణానికి మూలాధార స్తంభాలు. పంచాయతీలు, మున్సిపాలిటీలూ, నగరపాలక సంస్థలూ ప్రజలకు దగ్గరగా ఉండి సేవలు అందించే నియంత్రణ వ్యవస్థలుగా పనిచేస్తాయి. ప్రజల ప్రత్యక్ష ఓట్లతో ఏర్పడే ఈ శక్తి కేంద్రాల్లో అన్ని సామాజిక వర్గాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్నదే రాజ్యాంగ లక్ష్యం. అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 42శాతం పెంచిన చట్టం చేసిన నేపథ్యంలో చట్టబద్ధత, ఎన్నికల నిర్వహణ, రాజకీయ ఉద్దేశ్యం వంటి అంశాల్లో వివాదాలు చెలరేగాయి. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో అమలులో ఉన్న 34 శాతంతో పోలిస్తే ఇది 8 శాతం పెంపు. బీసీలకు ప్రాధాన్యతనిచ్చే ఉద్దేశంతో పాటు, రాజకీయంగా వారిని ఆకర్షించాలన్న వ్యూహాత్మక దృష్టితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ ఇది న్యాయపరంగా నిలబడగలదా? అన్న ప్రశ్న తీవ్రంగా ఉత్పన్నమవుతోంది. భారత రాజ్యాంగంలోని 73వ, 74వ సవరణలు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించేందుకు మార్గనిర్దేశం చేస్తాయి. అయితే సుప్రీం కోర్టు పలు తీర్పుల ద్వారా కొన్ని ప్రమాణాలను ఖరారు చేసింది ు రిజర్వేషన్ల మొత్తం 50 శాతాన్ని మించకూడ దన్నది ప్రధాన నిబంధన. అయితే తప్పని సందర్భాల్లో మూడు కీలక ప్రమాణాలు నిరూపించాల్సిన అవసరం ఉంది: (1) బీసీ జనాభా ఆధారిత విశ్లేషణ, (2) బీసీల రాజకీయ వెనుకబాటు నిర్ధారణకు నిపుణుల కమిషన్ నివేదిక, (3) 50 శాతం మించకుండా నియంత్రణ. తెలంగాణ ప్రభుత్వం తాజా నిర్ణయంలో ఈ మూడు ప్రమాణాల్లో ఏదీ నిరూపణకు నోచుకోలేదన్నది న్యాయవాదుల అభిప్రాయం. ఈ పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణ వ్యవధిపై ప్రభుత్వ అఫిడవిట్, ఎన్నికల కమిషనర్ అభిప్రాయాల్లో కూడా భేదాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం 30 రోజులు అవసరమని పేర్కొంటే, ఎన్నికల కమిషనర్ ప్రకారం రిజర్వేషన్ల పునర్విభజన, గెజిట్ ప్రకటన, డేటా పరిశీలన వంటి ప్రక్రియల నిమిత్తం 60 రోజులు అవసరమని స్పష్టం చేశారు. ఈ సమయ ప్రమాణాల మధ్య ఉన్న వ్యత్యాసం ఎన్నికల ప్రక్రియను మరింత ఆలస్యానికి గురిచేసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవులకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అందులో 42 శాతం స్థానాలకు బీసీలకు రిజర్వేషన్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. కొత్త రిజర్వేషన్ అమలుతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. అయితే ఈ మొత్తాన్ని సమర్థవంతంగా నిర్వహించాలంటే ప్రభుత్వం నుంచి ఎన్నికల కమిషన్‌కు సరైన సమాచారం, సకాలంలో డేటా అందాల్సిన అవసరం ఉంది. ఇదే ఆలస్యం అయితే ప్రజాస్వామ్య పరిపాలనలో ఖాళీ ఏర్పడే ప్రమాదం ఉంది. రాజకీయ కోణంలో ఈ నిర్ణయం బీసీ వర్గాలను ఆకర్షించాలన్న వ్యూహంగా కనిపిస్తున్నా, న్యాయస్థానంలో దీని వెనుక ఉన్న ప్రక్రియ సుస్థిరంగా లేకపోతే, అధికార పార్టీకి పరాభవం తప్పదు. ఎన్నికల ప్రక్రియ ఆగిపోతే స్థానిక పరిపాలన కుంటుపడి ఎన్నికల నిర్వహణలో జాప్యం అనివార్యం కావచ్చు. ఇది ప్రజా ప్రజా ప్రతినిధులకు, పార్టీలకు మాత్రమే కాదు, ప్రజలకూ నష్టమే. ఇక కేంద్ర ప్రభుత్వ వైఖరి కూడా ప్రాధాన్యతగా మారింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర నిర్ణయంపై కేంద్రం స్పందించే విధానం విశేష చర్చకు దారి తీస్తున్నది. సాధారణంగా రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియలో కేంద్ర ప్రమేయం ఉండదు. కానీ రిజర్వేషన్ల విధానం రాజ్యాంగ పరిమితులకు విరుద్ధమైతే కోర్టు అభ్యర్థించిన సందర్భంలో కేంద్రం తన అభిప్రాయాన్ని తెలియజేస్తుంది. గతంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశాలలో కేంద్రం తన అభిప్రాయాన్ని వెల్లడించిన సందర్భాలు ఉన్నాయి ు బీసీలకు రిజర్వేషన్ అవసరమే కానీ చట్టబద్ధత అవసరం అన్నదే కేంద్ర స్థాయి వైఖరి. ఇటీవల ఎన్డీఏ కూటమిలో కొత్త బీసీ నేతలకు ప్రాధాన్యత ఇచ్చినదాన్ని బీజేపీ వ్యూహాత్మక రాజకీయంగా పరిగణించవచ్చు. బీసీ ఓటు బ్యాంకును ఆకర్షించాలన్న రాజకీయ వ్యూహంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బయటకు తటస్థంగా కనిపించడంతో పాటు లోపల రాజకీయ ప్రయోజనాలను కలిసివచ్చే రీతిలో వ్యవహరించ వచ్చన్న అనుమానాలు వెలుగు చూస్తున్నాయి. అయినా రిజర్వేషన్ వ్యవహారంలో మాత్రం కేంద్రం చాలా జాగ్రత్తగా స్పందించే అవకాశం ఎక్కువగా ఉంది. ఇక్కడ మరో కీలక అంశం ు జాతీయ బీసీ జనగణన డేటా లేకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం తక్కువ స్థాయిలో సర్వేలు, కమిషన్ నివేదికల ఆధారంగా రిజర్వేషన్లను సజావుగా అమలు చేయవచ్చన్న న్యాయ అభిప్రాయాలున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇలాంటివి చేపడితే కేంద్రం నుంచి వ్యతిరేక స్పందన తక్కువగా ఉండే అవకాశం ఉంది. గతంలో కేంద్రం తరచుగా రాష్ట్రాలకు స్వతంత్ర నిర్ణయాధికారం ఉందన్న అభిప్రాయాన్ని వెల్లడించిన సందర్భాలున్నాయి. తుది విశ్లేషణలో చూస్తే ు బీసీ రిజర్వేషన్ అంశం ఒక సామాజిక న్యాయ విధానం అయినప్పటికీ, అది రాజ్యాంగ ప్రమాణాలకు లోబడి అమలవ్వాలి. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడం ప్రజాస్వామ్యంలో అవసరమే కానీ, చట్టపరమైన ప్రమాణాలను పక్కన పెట్టి ఆ లక్ష్యాన్ని సాధించలేం. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజికంగా సమర్థనీయమైనదైనా, న్యాయస్థానాల్లో నిలబడగలగాలంటే ప్రక్రియా పరంగా పటిష్ఠత అవసరం. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో వైఖరిని స్పష్టం చేసి, న్యాయ ప్రమాణాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే ఈ సంక్షోభం పరిష్కారానికి మార్గం.

# ఎమర్జెన్సీలో హక్కుల కాలరాత

స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత వివాదాస్పదమైన కాలమది. ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 1975 జూన్ 25న అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన మరిచి పోలేని దినమది. ఎమర్జెన్సీ అమలైన ఆ 21 నెలలు స్వతంత్ర భారత చరిత్రలో వాస్తవంగా చీకటి రోజులు. అంతకు ముందు దేశంలో రెండు సార్లు అత్యవసర పరిస్థితి విధించారు. తొలిసారి 1962లో చైనాతో యుద్ధం, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలోనూ అత్యవరసర పరిస్థితి ప్రకటించారు. కానీ మూడవ సారి యుద్ధమేదీ లేకపోగా, 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఏకపక్షంగా వ్యవహరించి దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని విధించారు. అంతర్గత అలజడి పేరుతో ఎమర్జెన్సీ విధించిన నాటి ప్రధాని ఇందిరా గాంధీ... తన రాజకీయ ప్రత్యర్థులను జైలుకు పంపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత వివాదస్పదమైన నిర్ణయాల్లో ఈ అత్యవసర పరిస్థితి ఒకటి. ఇందిర సిఫార్సుతో రాజ్యాంగం లోని ఆర్టికల్ 352 (1)లోని అంతర్గత అత్యవసర పరిస్థితి నిబంధన వినియో గించుకుని నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 1975 జూన్ 25 అర్ధరాత్రి 11.45 నిమిషాలకు ఎమర్జెన్సీ విధిస్తున్నట్టు ప్రకటించారు. జాతీయ అత్యవసర పరిస్థితిలో ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు అప్రకటిత నియంతృత్వ పాలనలో దేశం చేదు అనుభవాలు అనుభూతులు, అనుభూతులను చవి చూసింది. అందుకే జూన్ 25ను భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా అభివర్ణిస్తారు. అత్యయిక స్థితి విధించిన వెంటనే ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేశారు.

జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్, చరణ్ సింగ్, మొరార్జీ దేశాయ్, నానాజీ దేశ్‌ముఖ్, మధు దండావతే, రామకృష్ణ హెగ్డే, సికందర్ భక్త్, హెచ్‌డీ దేవెగౌడ, అరుణ్ జైట్లీ, రవిశంకర్ ప్రసాద్, రామ్ విలాస్ పాస్వాన్, సుబ్రమణ్య స్వామి, లాలు ప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్.. ఇలా ప్రతిపక్షాల నేతల తో దేశ భద్రతకు ముప్పుందంటూ వారిని జైల్లో పెట్టడం జరిగింది. ఎన్నికల వాయిదా, ప్రభుత్వ వ్యతిరేకతను అణచి వేయడం, పత్రికలపై నియంత్రించడం లాంటి చర్యలను చేపట్టారు. ఇది 1977 మార్చి 21 వరకు 21 నెలలపాటు కొనసాగింది. ఆదేశాల ద్వారా పరిపాలిస్తూ ఎన్నికలను నిలిపివేసి, పౌరహక్కులు అడ్డుకునే అధికారాన్ని రాష్ట్రపతి ద్వారా అత్యవసర పరిస్థితి ప్రధాన మంత్రికి అందించింది. అంతకు ముందు 1971 సాధారణ ఎన్నికల్లో గరీబీ హఠావో నినాదంతో 352 పార్లమెంటు స్థానాలను ఇందిర సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. మరోవైపు రాజ్యసభలోనూ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉంది. తిరుగులేని మెజార్టీతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యింది. ఇదే సమయంలో ప్రాంతీయ పార్టీలు సైతం వివిధ రాష్ట్రాల్లో బలపడటం... రాజకీయంగా, ఆర్థికంగా అవి స్వతంత్రంగా వ్యవహరించడంతో ఇందిరా గాంధీని కలవరపెట్టాయి. అలాగే మౌలికాంశాలైన ప్రాథమిక హక్కులు లాంటివి ప్రభావితం చేస్తున్నప్పుడు రాజ్యాంగాన్ని పార్లమెంటు సవరించ కూడదని ప్రఖ్యాత గోలక్ నాథ్ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ తీర్పును రద్దుచేస్తూ ఇందిర నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రాథమిక హక్కులను ప్రభావితం చేసేలాంటి రాజ్యాంగ సవరణలు కూడా చేయొచ్చని నిరూపించింది. దీంతో న్యాయ వ్యవస్థను ప్రభుత్వ నియంత్రించి నట్టయ్యింది. ఇందిరా గాంధీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ 1973-75 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాజకీయ ఆందోళనలు చెలరేగాయి. వీటన్నింటిలోనూ డిసెంబరు 1973 నుంచి మార్చి 1974 వరకూ గుజరాత్‌లో సాగిన నవ నిర్మాణ్ ఉద్యమం చెప్పుకోదగ్గది. ఇది ఎంతలా అంటే రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం చినికి చినికి గాలివానగా మారి ప్రభుత్వాన్ని రద్దుచేసేదాకా సాగింది. తత్ఫలితంగా ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రి చిమన్ భాయ్ పటేల్ రాజీనామా చేయడంతో రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది. ఇదే సమయంలో మరింత శక్తిని ఎన్నికైన పరిపాలకుని చేతిలో పెట్టాలంటే రాష్ట్రపతి పాలనే మేలు అంటూ కొంత మంది కాంగ్రెస్ నేతలు సూచించారు. ఇదే సమయంలో బిహార్‌లో కూడా అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమం తీవ్రమైంది. అధిక ధరలు, అవినీతికి వ్యతిరేకంగా లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. జేపీ ఇచ్చిన సంపూర్ణ క్రాంతి పిలుపునకు స్పందిస్తూ దేశ వ్యాప్తంగా ప్రజలు శాంతియుత నిరసనలు కొనసాగించారు. ఎమర్జెన్సీకి ముందు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి రాయ్‌బరేలీ స్థానం ఇందిర గెలిచారని, ఆ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆమె ప్రధాన ప్రత్యర్థి రాజ్ నారాయణ్ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదంటూ 1975 జూన్ 12న అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అయితే ఆమె రాజీనామా చేయకుండా హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జూన్ 25న జస్టిస్ కృష్ణ అయ్యర్ అలహాబాద్ హైకోర్టు తీర్పుపై స్టే ఇస్తూ ఇందిర ప్రధాని పదవిలో ఉండొచ్చని, కాకపోతే తుది తీర్పు వెలువడే వరకు ఎంపీగా కొనసాగ కూడదని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో మాట్లాడవచ్చు కానీ ఓటు వేసే అధికారం ఆమెకు ఉండదని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధింపుతో 1975 జూన్ 25న జరిగిన తప్పిదాన్ని 1977 మార్చి 21న ప్రజలు తమ తీర్పుతో సరిచేశారు. 1977 మార్చి ఎన్నికలలో ఇందిర ఘోర పరాజయంతో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగింది.

## మూలపాడు వద్ద అమరావతి గేట్ వే

విజయవాడ, జూన్ 24, ఇప్పటి వరకు ఎన్నో గేట్ వేలు చూసి ఉంటారు. కానీ ఇక్కడ నిర్మిస్తున్న గేట్ వే గురించి తెలుసుకుంటే, ఔరా అనేస్తారు. అందుకు వేదికగా మారింది ఏపీ రాజధాని అమరావతి. ఇప్పటికే ఎన్నో రికార్డులను దక్కించుకున్న అమరావతి అమ్ముల పొదిలో మరో రికార్డు చేరువ కానుంది. ఇంతకు ఆ రికార్డు ఏమిటి? అసలు గేట్ వే వింతలు విశేషాలు ఏమిటో తెలుసుకుందాం. అమరావతి ఇది కేవలం ఒక పేరు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న మౌన చలనాలకి ఇప్పుడు కొత్త ఊపొస్తుందనిపిస్తోంది. మళ్లీ ఓ దిశగా అమరావతి వైపు అధికారులు, ఇంజినీర్లు కదులుతున్నట్టుంది. అయితే ఈసారి దృష్టి కేంద్రంలో ఉన్నది ఒక ప్రత్యేక ప్రాంతం. అక్కడే రాజధానికి ప్రధాన ద్వారం ఏర్పడబోతోందన్న వార్తలు అధికార వర్గాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. ఈ బ్రిడ్జి ఎక్కడా.. చూసి ఉండరేమో! ఇప్పటికే విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి మూలపాడు వద్ద ఒక ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ బ్రిడ్జి కేవలం ఓ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ గానే కాకుండా, అమరావతి నగరానికి ఒక గుర్తింపు చిహ్నంగా మారే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. అందుకే, మూలపాడు ప్రాంతాన్ని అమరావతికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో భూకణాలను పరీక్షించేందుకు అక్కడ మట్టి నమూనాల పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ భూసామర్థ్య పరీక్షలు విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి పై అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇది కేవలం ఒక సాధారణ పరీక్ష ప్రక్రియ కాదు.. ఇది రాజధాని యొక్క భవిష్యత్ ప్రవేశద్వారానికి వేసే మొదటి అడుగు అని చెప్పవచ్చు. మూలపాడు ప్రాంతం రాజధానికి దగ్గరగా ఉండడమే కాకుండా, రవాణా దృష్టికోణంలోనూ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. అందువల్లే అధికార యంత్రాంగం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తూ, అక్కడే ఐకానిక్ బ్రిడ్జితో కూడిన గేట్‌వే అభివృద్ధికి పునాదులు వేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వ స్థాయిలో ఆమోదం లభిస్తే, మూలపాడు ప్రాంతం అమరావతి నగరానికి ప్రధాన ఎంట్రీ పాయింట్‌గా మారనుంది. దీంతో ఆ ప్రాంత అభివృద్ధి వేగంగా పెరిగే అవకాశముంది. ఒకవేళ మూలపాడు ద్వారా రాజధాని అభివృద్ధికి తొలి అడుగు పడితే, అక్కడి స్థానికులకు, వ్యాపారికులకు, రవాణా రంగానికి ఎంతో లాభం చేకూరుతుంది. అంతేగాకుండా, విమానాశ్రయాల నుంచి వచ్చే ప్రయాణికులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రముఖులకూ ఇదే ప్రధాన మార్గంగా నిలవనుంది! ఇకపోతే, మూలపాడు బ్రిడ్జి ప్రాజెక్టు ప్రత్యేకత ఏంటంటే, ఇది కేవలం వాహనాల రాకపోకలకే కాదు, నగర ముఖచిత్రాన్ని ప్రతిబింబించేలా ఒక ఐకానిక్ ఆర్కిటెక్చర్‌గానూ నిర్మించనున్నారు. శిల్పకళ, ఆధునిక నిర్మాణ శైలి కలబోతగా ఇది ఉండనుంది. ఒక నగరాన్ని గుర్తించే ప్రధాన ద్వారం ఎలానీ ఉండాలో దానికి ఇది ఒక ప్రేరణగా నిలవబోతోంది. విదేశీ మోడళ్లను పరిశీలించి, ఉత్తమ డిజైన్‌ను ఎంచుకునేందుకు అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదొక అద్భుతం.. ఇక మొట్టమొదటగా మూలపాడును ఎంపిక చేయడానికి మరో కారణం.. ఇది విజయవాడకు అత్యంత సమీపంగా ఉంది. విజయవాడ మెట్రో రైలు, రింగ్ రోడ్ల ప్రాజెక్టులతో కలిపి అమరావతికి తీసుకెళ్లే ప్రధాన రహదారిగా దీన్ని అభివృద్ధి చేయవచ్చు. దీంతో పర్యాటక రంగం, వాణిజ్య కార్యకలాపాలు మరియు ఆస్తి విలువలు అన్నీ పెరిగే అవకాశముంది. మూలపాడు పేరే వచ్చే రోజుల్లో హాట్ లొకేషన్‌గా మారిపోవచ్చని అంటున్నారు రియల్ ఎస్టేట్ వర్గాలు కూడా. ఇప్పటికే రాజధాని నిర్మాణం విషయంలో ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపడుతుండగా, వాస్తవిక దిశగా ముందడుగులు పడుతున్నాయి. అలా ముందుగా ప్రారంభించబోయే ప్రధాన అడుగు.. గేట్‌వే టు అమరావతి అనేది మూలపాడులో ఉండబోతుందన్న సంకేతాలు ఇప్పుడు అధికార వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మట్టినమూనాల పరీక్షలు ఆ ప్రాంత భవిష్యత్తుకు పునాది వేస్తున్నట్లుగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, మూలపాడు ప్రాంతం ఒక సాధారణ గ్రామం నుండి రాజధానికి ముఖద్వారంగా అభివృద్ధి చెందబోతుంది. అక్కడ ప్రారంభించబోయే బ్రిడ్జి కేవలం కాంక్రీటు నిర్మాణం కాదు.. అది అక్షరాలా అమరావతికి తలుపుగా నిలవనుంది. ఇది రాజధాని నగరంలో అధికారిక అభివృద్ధి ప్రారంభమవుతోందని సంకేతమిచ్చే తొలి నిర్మాణం కావడం విశేషం. ఇక అమరావతికి మార్గం ఖరారవుతోంది, కదలిక మొదలైంది

## ఏపీలో మరో నేషనల్ హైవేకు మహర్ధశ

విజయవాడ, జూన్ 24, ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా 216హెచ్ జాతీయ రహదారికి మోక్షం కలిగింది. పెడన-లక్ష్మీపురం మధ్య 120.85 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారిని రూ.4245 కోట్లతో విస్తరించనున్నారు. ఈ హైవే గుడివాడ, హనుమాన్‌జంక్షన్, నూజివీడు మీదుగా లక్ష్మీపురం వరకు వెళ్తుంది. ఈ హైవే వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు వాహనాల రద్దీ కూడా తగ్గుతుందని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలకు సంబంధించి కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ క్రమంలో మరో హైవేకు మోక్షం కలిగింది. 216హెచ్ జాతీయ రహదారిలో పెడన-లక్ష్మీపురం మధ్య విస్తరించనున్నారు. ఈ 216హెచ్ రహదారి 120.85 కి.మీ మేర నాలుగు వరుసలుగా రూ.4245 కోట్లు కేటాయించారు. ఈ హైవే విషయానికి వస్తే.. పెడన నుంచి మొదలై.. 'గుడివాడ, హనుమాన్‌జంక్షన్, నూజివీడు, విసన్నపేట మీదుగా లక్ష్మీపురం' వరకు వెళ్తుంది. ఈ రహదారి విస్తరణ వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని.. అలాగే వాహనాల రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు.ఈ నేషనల్ హైవే విస్తరణలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో 9 చోట్ల బైపాస్‌ను నిర్మించాలని ప్లాన్ చేశారు. గుడివాడలో 15.3 కిలోమీటర్ల మేర.. హనుమాన్‌జంక్షన్‌లో 12.5 కిలోమీటర్ల మేర.. గుడ్లవల్లేరులో 6.7 కిలోమీటర్ల మేర బైపాస్‌లు రానున్నాయి. అన్నవరంలో 2.9 కి.మీ మేర, పుట్టగుంటలో 2.4 కి.మీ చిన్న బైపాస్‌లు వస్తాయి. మొత్తం 54.6 కి.మీ మేర బైపాస్‌లు.. హనుమాన్ జంక్షన్‌లో రైల్వే లైన్ క్రాసింగ్ దగ్గర ఆర్వోబీ ప్లాన్ చేశారు. మరికొన్ని బ్రిడ్జిలు, కల్వర్టులు కూడా రానున్నాయి. ఈ మేరకు ఈ హైవేకు సంబంధించి అధికారులు డీపీఆర్ సిద్ధం చేశారు. ఈ హైవేకు అన్ని అనుమతులు అయ్యాక పనులు మొదలవుతాయంటున్నారు అధికారులు. ఈ హైవే విస్తరణ కోసం 700 ఎకరాల భూమిని సేకరించాలని.. దీనికి రూ.500 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. రెవెన్యూ అధికారులు భూమి ధరలను లెక్కించి.. ఆ తర్వాత దాని ప్రకారం పరిహారం అందజేస్తారు.ఈ నేషనల్ హైవేతో తెలంగాణకు, మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం కూడా ఏర్పడుతుందని చెబుతున్నారు. ఖమ్మం నుంచి గ్రానైట్‌ను మచిలీపట్నం పోర్టుకు తరలించడం ఈజీగా ఉంటుందంటున్నారు.

# 3000 సంవత్సరాల రక్తపాత చరిత్ర: ఇజ్రాయిల్-పాలస్తీనా: అస్తిత్వ యుద్ధం



ప్రజబలం హైదరాబాద్ ప్రతినిధి జూన్.24

ప్రస్తుతం ఇజ్రాయిల్

హమాస్‌పై విరుచుకుపడి, హిజ్బుల్లాను అంతం చేసి, ఇప్పుడు ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని భీకర దాడులు చేస్తోంది.

ఖమైని ప్రభుత్వాన్ని కూలదోయడానికి ఇజ్రాయిల్ చేస్తున్న ఈ ప్రయత్నంలో, ఇరాన్ కకావికలం అవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. దీనికి పాశ్చాత్య దేశాలు కూడా మద్దతుగా నిలుస్తున్నాయి.ఇజ్రాయిల్ యుద్ధ కళ, వారి వ్యూహాలు, మొసాద్ కార్యకలాపాల గురించి చాలా కథనాలు చూస్తున్నాం.

కానీ అసలు ఇజ్రాయిల్ ఎందుకు ఇంత రక్తపాతాన్ని కోరుకుంటుంది?

పక్కనున్న దేశాల నుంచి ఇజ్రాయిల్‌కు ఉన్న ప్రమాదం ఏమిటి?

ఈ ప్రశ్నలకు సమాధానం ఇజ్రాయిల్ చరిత్రలో ఉంది.

నెతన్యాహు ఇటీవల చెప్పిన మాటలు ఇజ్రాయిల్ పాలసీని స్పష్టం చేస్తాయి: "మా పాలసీ చాలా సులభం. యూదుల ప్రాణాలను రక్షించడానికి యూదుల దేశం (ఇజ్రాయిల్) ఏర్పాటు చేయబడింది. మాకు ఎప్పుడూ మమ్మల్ని మేము రక్షించుకునే హక్కు ఉంటుంది."

అవును

యూదుల పరిరక్షణ కోసమే ఇజ్రాయిల్ ఏర్పడింది. వారిని రక్షించడం తమ హక్కు అని, దాని కోసం ఎంత దూరమైనా వెళ్తామని ఇజ్రాయిల్ తన రక్షణ విధానంగా మార్చుకుంది. దీనికి వెనుక 3000 సంవత్సరాల రక్తసిక్తమైన చరిత్ర దాగి ఉంది.

జెరూసలేం- మూడు మతాల పవిత్ర భూమి, తరగని రక్త దాహం:

ఇజ్రాయిల్‌లోని జెరూసలేంలో ఉన్న ఒక చిన్న కొండ ప్రాంతం కోసం యూదులు, క్రైస్తవులు, ముస్లింలు గత 2000 సంవత్సరాల నుంచి కొట్టుకు చస్తూనే ఉన్నారు. దీనికోసం ఇప్పటివరకు సుమారు 41 యుద్ధాలు జరిగినట్లు తెలుస్తోంది.

జెరూసలేం, బాబిలోనియన్లు, బైజంటైన్లు, రోమన్ క్రైస్తవులు, ఆటమన్లు, అరబ్బులు వంటి అనేక వర్గాల వారి రక్తంతో ఇప్పటికీ తడిసిపోతోంది. ఈ పవిత్ర భూమి చరిత్రను ఇప్పుడు క్లుప్తంగా చూద్దాం.

యూదు మతం పుట్టుక, ఇజ్రాయిల్ ఆవిర్భావం:

దాదాపు 3000 సంవత్సరాల క్రితం, మూడు ఎడారి మతాలకు మొదటి ప్రవక్తగా భావించబడే అబ్రహం నుండి యూదు మతం స్థాపించబడింది. జెరూసలేంలోని ఒక కొండ మీద అబ్రహంకు దేవుడి సాక్షాత్కారం అయింది.

ఆ కొండ మీది మట్టితోనే దేవుడు ఆదామును సృష్టించాడని యూదుల నమ్మకం. అబ్రహంకు ఇస్మాయిల్, ఇస్సాక్ అనే ఇద్దరు పిల్లలు. దేవుని ఆదేశం మేరకు అబ్రహం తన కొడుకు ఇస్సాకును బలి ఇవ్వడానికి జెరూసలేంలోని ఆ కొండకు తీసుకువెళ్లాడు.

అతని భక్తికి ముగ్ధుడైన దేవుడు ఇస్సాక్‌కు ప్రాణదానం చేశాడని చెబుతారు. ఈ పవిత్ర స్థలాన్ని హర్ హబాయిత్ అని పిలుస్తారు.

అబ్రహం పేరు మీదనే యూదు మతం, క్రైస్తవం, ఇస్లాం ఈ మూడు మతాలను అబ్రహామిక్ రిలీజియన్స్ అంటారు.

అబ్రహం మనవడు జాకోబ్ మహా పరాక్రమశాలి. దేవదూతతో పోరాడి, ఇజ్రాయిల్ అనే బిరుదును పొందాడు. ఇజ్రాయిల్ అంటే "దేవుడిని చూసినవాడు" అని అర్థం. అతను నిర్మించిన ప్రదేశం కాబట్టి దీనికి ఇజ్రాయిల్ అనే పేరు వచ్చింది.

దేవాలయాల చరిత్ర – విధ్వంసం:

యూదుల ప్రసిద్ధ రాజైన కింగ్ సాలమన్ జెరూసలేం కొండ మీద ఒక పవిత్రమైన దేవాలయాన్ని నిర్మించాడు. ఇది మొదటి దేవాలయం (ఫస్ట్ టెంపుల్). ఆ కొండకు టెంపుల్ మౌంట్ అనే పేరు వచ్చింది. బాబిలోనియన్లు యూదుల మీద దాడి చేసి, జెరూసలేమును వశపరుచుకొని, దేవాలయాన్ని నేలమట్టం చేశారు. తర్వాత 500 సంవత్సరాలకు, యూదులు మళ్ళీ తమ దేవాలయాన్ని అదే స్థలంలో కట్టారు. దీన్ని సెకండ్ టెంపుల్ అంటారు.

క్రైస్తవం, రోమన్ దాడులు:

సెకండ్ టెంపుల్ నిర్మాణం తర్వాత 600 సంవత్సరాలకు, యేసుక్రీస్తు జెరూసలేంలో మత ప్రచారం ప్రారంభించాడు. యూదులు ఆయన్ను ఇదే కొండ మీద సిలువ వేశారు. దీంతో క్రైస్తవం యూదులకు బలమైన శత్రువర్గంగా మారింది.

రోమన్ సామ్రాజ్యం తమ చేతిలోకి రాగానే, క్రీస్తు శకం 70లో రోమన్లు యూదుల మీద ప్రతీకారం తీర్చుకొని, సెకండ్ టెంపుల్‌ను ధ్వంసం చేశారు. అయితే, ఆ దేవాలయంలోని పశ్చిమ భాగంలోని ఒక గోడ మాత్రం నేటికీ నిలిచి ఉంది. దీన్ని వెస్టర్న్ వాల్ అని పిలుస్తారు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూదులకు ఇది అత్యంత పవిత్ర స్థలం.

క్రీస్తు శకం 132–136 మధ్య కాలంలో, హాడ్రియన్ చక్రవర్తి నాయకత్వంలో రోమన్లు యూదులపై భీకర దాడులు చేసి, సుమారు 5 లక్షల మంది యూదులను హతమార్చారు. అంతేకాదు, ఇజ్రాయిల్ అనే పేరును తొలగించి, ఆ దేశానికి సిరియా పాలస్తీనా అని పేరు మార్చి, జెరూసలేమును రాజధానిగా ప్రకటించాడు. దీంతో యూదులు తమ మాతృభూమిని వదిలి ప్రపంచం నలుమూలలా చెదిరిపోయారు.

ఇస్లాం ప్రవేశం, మసీదుల నిర్మాణం:

ఖురాన్ ప్రకారం, క్రీస్తు శకం 620లో మహమ్మద్ ప్రవక్త బురాక్ అనే రెక్కల గుర్రం మీద మక్కా నుండి జెరూసలేంకు వచ్చి, అక్కడి నుంచి స్వర్గానికి వెళ్ళి దేవుడితో సంభాషించి, తిరిగి జెరూసలేంలో దిగారని ముస్లింల నమ్మకం.

ఈ ప్రదేశాన్ని ముస్లింలు హరాం అల్ షరీఫ్ అని పిలుస్తారు. క్రీస్తు శకం 632లో మహమ్మద్ ప్రవక్త మరణం తర్వాత, ఉమైద్ ఖలీఫా నాయకత్వంలో జెరూసలేం ముస్లింల వశమైంది.

ఖలీఫా అక్కడ ఒక మసీదు కట్టించి దానికి అల్ అక్సా అని పేరు పెట్టాడు. మహమ్మద్ ప్రవక్త ఎగిరిన రాయి ఉన్న ప్రదేశంలో డోమ్ ఆఫ్ ది రాక్ అనే మరొక మసీదు కట్టి, దాని గోపురానికి బంగారు రేకు తొడిగించారు.

మొదటి యూదు దేవాలయం ఉన్న స్థలంలోనే ఈ మసీదులు కట్టారని చాలామంది చరిత్రకారులు చెబుతారు, దీనిపై అనేక వివాదాలు ఉన్నాయి.

క్రూసేడ్‌లు, జెరూసలేం తిరిగి స్వాధీనం:

క్రైస్తవులు జెరూసలేంను కోల్పోయిన తర్వాత, పోప్ క్రైస్తవులను ఏకం చేసి ఇస్లాంకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాడు. ఈ పవిత్ర యుద్ధాలను క్రూసేడ్స్ అంటారు.

దశాబ్దాల పాటు జరిగిన ఈ క్రూసేడ్లలో, 1099లో క్రైస్తవులు ముస్లింల నుండి జెరూసలేంను తిరిగి వశపరుచుకున్నారు. అయితే 88 సంవత్సరాల తర్వాత, 1187లో ముస్లింలు తిరిగి జెరూసలేంను భారీ రక్తపాతంతో గెలిచారు. ఆనాడే మసీదుల నిర్వహణ కోసం వక్ఫ్ సమితి నియామకమైంది, ముస్లిమేతరుల ప్రవేశాన్ని నిషేధించారు.

ప్రపంచవ్యాప్తంగా చెల్లాచెదురైన యూదులు మాత్రం "వచ్చే నూతన సంవత్సర సబ్బత్ ఆచరణను జెరూసలేం పవిత్ర గోడ ముందు చేసుకుంటాను" అనే సంకల్పాన్ని తరం తరం అందిస్తూ వచ్చారు. "నెక్స్ట్ ఇయర్ ఇన్ జెరూసలేం" అనే మాటను ఇప్పటికీ యూదులు తరచు ఉపయోగిస్తారు.

తమ పూర్వీకుల స్థలమైన ఇజ్రాయిల్‌ను తిరిగి పొందాలని, జెరూసలేంలో తమ పవిత్ర క్షేత్రం మళ్ళీ నిర్మాణం అవ్వాలనే యూదుల కల నిరంతరం జ్వలిస్తూ వచ్చింది.

ఇజ్రాయిల్ పునర్నిర్మాణం, ఆరు రోజుల సమరం:

భారతదేశంలో తప్ప మిగిలిన అన్ని దేశాల్లో యూదులు అత్యాచారాలు, అవమానాలకు గురయ్యారు. హిట్లర్ గ్యాస్ చాంబర్లలో 60 లక్షల మంది యూదులు ప్రాణాలు కోల్పోయారు. ఈ భయంకర పరిస్థితుల నుండి సజీవంగా బయటపడిన యూదులు, తమ పూర్వీకుల త్యాగ బలిదానాలకు సాక్షి అయిన ఇజ్రాయిల్ నేల మీద అడుగు మోపారు.

19వ శతాబ్దం ప్రారంభంలో ప్రపంచం నలుమూలల నుంచి యూదులు తమదైన దేశాన్ని నిర్మించుకోవడానికి తిరిగి రాసాగారు. పాలస్తీనా అని పిలవబడుతూ అరబుల పిడికిలిలో ఉన్న తమ స్వస్థలానికి వచ్చి, అక్కడ స్థలాలను కొనుక్కొని చట్టబద్ధంగా నివసించసాగారు.

రెండవ ప్రపంచ యుద్ధంలో టర్కీని లొంగతీసుకున్న బ్రిటిషర్లు, వారి అధీనంలో ఉన్న పాలస్తీనా భూమిని 1948లో రెండు భాగాలుగా విభజించారు: అరబ్బులకు పాలస్తీనా, యూదులకు ఇజ్రాయిల్. ముస్లింల తీవ్ర వ్యతిరేకత మధ్య ఇజ్రాయిల్ ఏర్పడింది. చుట్టూ ఉన్న ముస్లిం దేశాలకు ఇది రుచించలేదు.

జెరూసలేమును తమ రాజధానిగా ఇవ్వాలని యూదులు ఐక్యరాజ్య సమితికి విన్నవించుకున్నా, అరబ్బుల ఆగ్రహాన్ని తగ్గించడానికి బ్రిటిషర్లు జెరూసలేమును యూదులకు గాని, అరబ్బులకు గాని ఇవ్వకుండా ఐక్యరాజ్య సమితి పరిధిలో ఉండేలా నిర్ణయించారు.

కొంతకాలం శాంతి ఉన్నా, 1967లో జెరూసలేమును వశపరుచుకోవడానికి అరబ్బు దేశాల సహకారంతో పాలస్తీనా సిద్ధమైంది. దీన్ని ముందుగానే గ్రహించిన ఇజ్రాయిల్, ప్రపంచ యుద్ధ చరిత్రలో అత్యంత వ్యూహాత్మక యుద్ధమని పిలవబడే ఆరు రోజుల సమరానికి నాంది పలికింది.

ఒంటరి దేశమని భావించి గుంపుగా వచ్చిన అరబ్బులు ఇజ్రాయిల్ దాడులకు బెంబేలెత్తిపోయారు. అప్పటివరకు జెరూసలేమును వశపరుచుకోకుండా వదిలివేసిన యూదులు దాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఒప్పందం ప్రకారం, టెంపుల్ మౌంట్ బాధ్యతను జోర్డాన్‌కు అప్పగించి, యూదులకు అక్కడ ప్రార్థనకు అవకాశం కల్పించారు.

మతపరమైన యుద్ధం, భవిష్యత్ పరిణామాలు:

ఈ రక్త చరిత్రను చెరిపేసి, ఏమీ తెలియని అమాయకుల్లా ఆయా దేశాల్లోని నాయకులు భారతదేశానికి మానవ హక్కుల గురించి ఉపదేశాలు ఇస్తూ ఉంటారు.

మతం కోసం మారణహోమం సృష్టించిన ఆ మత ప్రబోధకులు "రిలీజియన్ ఆఫ్ పీస్" అని, "రిలీజియన్ ఆఫ్ లవ్" అని అసలు సంబంధం లేని పదాల్ని వారికి ఆపాదించుకుంటూ హిందువులను దూషించే ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఇది హాస్యాస్పదం.

నిజానికి ప్రస్తుతం ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం మతపరమైన యుద్ధమే. ఇజ్రాయిల్ పైన జరుగుతున్న దాడులు మతపరమైనవే. దీంట్లో చలిగాచుకుంటున్న పాశ్చాత్య దేశాలు, వారికి ఉన్న ఆసక్తులు, అవన్నీ కూడా మతాన్ని, వారి సంస్కృతిని, వారి చరిత్రను ఆధారం చేసుకొని నడుస్తున్నవే.

వాస్తవానికి నాగరికత యుద్ధం కాస్తా భౌగోళిక రాజకీయ పరిణామాల్లో భాగంగా దౌత్యపరమైన అవసరాలు, వ్యాపార సంబంధాల్లోకి వెళ్లడంతో ఈ యుద్ధం కొనసాగుతూనే ఉంది.

శాంతి కాముక దేశంగా భారత్ నిలబడి ఉంది కానీ, ప్రపంచ దేశాల చరిత్ర గమనిస్తే హింసాత్మకంగానే సాగుతుంది. ఆ హింస నుంచే ఇప్పుడు మనం చూస్తున్న ఆవిష్కరణలు, యుద్ధ వ్యూహాలు, రణ సూత్రాలు వచ్చాయి.

ఇజ్రాయిల్ 1948లో ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు యుద్ధాలు చేస్తూనే ఉంది. పక్కనున్న దేశాలతో జరుగుతున్న ప్రత్యక్ష యుద్ధాలు కావచ్చు, మొసాద్ చేస్తున్న ఆపరేషన్లు కావచ్చు – ఇదంతా అస్తిత్వ యుద్ధమే!!...

# వైసీపీకి కలిసి రాని కాలం

గుంటూరు, జూన్ 24, వైసీపీలో నేతలు ఎందుకు భయపడుతున్నారు? పల్నాడు టూర్ వ్యవహారం అధినేతతోపాటు కేడర్‌కు చిక్కులు తెచ్చిపెట్టిందా? ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు కీలక నేతలు ముఖం చాటేస్తున్నారా? పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేడర్ ఆలోచన చేస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అధినేత అనేవారు జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే నేతలేకాదు.. చివరకు కేడర్ సైతం దూరం అవుతుంది. వైసీపీకి ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎదురైంది. పల్నాడు టూర్ వ్యవహారంలో కీలక నేతలపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ టూర్‌లో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందపడి ఓ వ్యక్తి చనిపోవడంతో కలకలం రేపింది. దీనికి సంబంధించి సాక్ష్యాలు బయటపెట్టి కేసు నమోదు చేశారు పోలీసులు. ఏ1 రమణారెడ్డి కాగా, ఏ2గా జగన్ పేరు ప్రస్తావించారు. హత్య కిందకు రాని కల్పబుల్ హోమీ సైడ్ సెక్షన్ కింద కేసు రిజిస్టర్ అయ్యింది. అంటే ఒక వ్యక్తికి చావుకు కారణమైనప్పుడు ఆ తరహా సెక్షన్ ఉపయోగిస్తారు. ప్రస్తుతం పల్నాడు పోలీసులు అదే చేశారు. ఈ కేసు నమోదు చేయడానికి ముందు ఆ సెక్షన్‌పై కూలంకుషంగా చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకున్నారు. నిర్లక్ష్యంతో చావుకు కారణమని భావించి బీఎన్ఎస్ 106(1)) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. దర్యాప్తులో దొరికిన ఫుటేజీలు ఆధారంగా కల్పబుల్ హోమీసైడేనని నిర్ధారణకు వచ్చారు అధికారులు. చివరకు ఈ సెక్షన్ జత చేశారు.జగన్ సహా మిగతా నిందితులపై ఈ సెక్షన్ పెట్టారు పోలీసుల. నేరం నిరూపణ అయితే ఈ సెక్షన్ కింద జీవిత ఖైదు విధించే అవకాశముందని కొందరు అడ్వకేట్లు చెబుతున్నమాట. నేర తీవ్రతను బట్టి జైలు శిక్ష, జరిమానా రెండూ విధించేందుకు అవకాశముందని అంటున్నారు. ఈ సెక్షన్ పూర్తిగా నాన్ బెయిల్‌బుల్ సెక్షన్ అని అంటున్నారు. నేరానికి ప్రేరేపించారనే అభియోగంపై బీఎన్ఎస్ 49 సెక్షన్‌ను ఈ కేసులో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఫుటేజ్ ఉండడంతో అధినేత జగన్‌కు కష్టాలు తప్పవని అంటున్నారు నేతలు, కేడర్. కేసు వేగంగా దర్యాప్తు న్యాయస్థానం ముందుకు వస్తే జగన్‌కు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. మరోవైపు సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు అమరావతి మహిళలు. ఆయనకు మద్దతుగా మాట్లాడిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. 'సాక్షి ఛానల్‌పై కడుపు మంటతో నిరసన వ్యక్తం చేస్తున్నారని చెబుతూనే మీడియా సమావేశంలో వెల్లడించారు. అంతేకాదు అమరావతి మహిళలను పిశాచులు, రాక్షసులు, రెండు కలిసిన సంకరజాతికి చెందినవారుగా వర్ణించారు. ఆ తెగకు చెందినవారిగా కనిపిస్తున్నారని, అలాంటి వారు మాత్రమే చేస్తారని' వ్యాఖ్యానించారు. తమ ఆత్మాభిమానం దెబ్బతినేలా సజ్జల వ్యాఖ్యలు చేశారని భావించింది మాదిగ కార్పొరేషన్. ఆ సంస్థ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళలను హేళన చేయడంతోపాటు వారి పుట్టుకను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఒకేరోజు అధినేత, కీలక నేతపై కేసులు నమోదు చేయడాన్ని జీర్ణించుకోలేకపోతోంది కేడర్.

# వెలుగులోకి నిత్య పెళ్లి కూతురు కతలు

ఏలూరు, జూన్ 24 పెళ్లయి విడాకులు తీసుకున్నారా.. లేదా వివాహం కాలేదన్న డిప్రెషన్లో ఉన్నారా.. అయితే మీకు ఫోన్ ద్వారా కానీ, ఎవరైనా పెళ్లిళ్ల బ్రోకర్ల ద్వారా కానీ మీకు చక్కని అమ్మాయి ఉంది.. చాలా మంచిది.. చాలా అందంగా ఉంటుంది.. అంటూ చెబితే మీరు అమ్మాయి ఫోటోచూసి ఉబ్బితబ్బిబ్బయ్యి పోకండి.. ఇలా చాలా మందే ఇలా మోసపోయారు.. ఈ విషయం ఎవరో చెబితే పెద్ద విషయం కాదు కానీ స్వయంగా మోసపోయిన బాధితులే బాబోయ్ ఈ నిత్య పెళ్లి కూతురు వలలో పడి మోసపోయామని ఏకంగా జిల్లా ఎస్పీకే ఫిర్యాదు చేశారు.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కు నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ, ఆమె తల్లి బేతి వీరలక్ష్మి, రామకృష్ణ, కళ్యాణ్ లు ఆర్థిక స్థిరత్వం కలిగి విడాకులు తీసుకున్న పురుషులను టార్గెట్ గా చేసుకుని మోసం చేస్తున్నారని ఇటీవలే పశ్చిమ గోదావరి జిల్లాలో కేసు నమోదయ్యింది.. అయితే ఈ కేసు విషయంలో న్యాయం కోరుతూ నిత్య పెళ్లికూతురిపై అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణరావుకు బాధితులు సోమవారం ఫిర్యాదు చేశారుతమ లాంటి వారిని మోసం చేసి 12 పెళ్లిళ్లు చేసుకుందని, ఆ తరువాత తమ వద్ద మొత్తం డబ్బు,బంగారం లాగేసి ఆపై సెక్షన్ 498 కేసులు పెట్టి వేధిస్తోందని వారంతా జిల్లా ఎస్పీ వద్ద వాపోయారు.. ఈ నిత్య పెళ్లికూతురు వలలో పడి మోసపోయిన తమకు న్యాయం చేయాలని వారు ఎస్పీకు విజ్ఞప్తి చేశారు..వైవాహిక జీవితంలో మనస్పర్థలు వచ్చో లేక మరే కారణం చేతనైనా విడిపోతే వారిలో చాలా మంది డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి మానసికంగా ఇబ్బందులు పడుతుంటారు.. సరిగ్గా ఈ నిత్య పెళ్లికూతురుకు వీళ్లే టార్గెట్‌గా మారుతున్నారని బాధితులు వాపోయారు. విడాకులు తీసుకుని డిప్రెషన్ లో ఉన్న పురుషులకు మాయ మాటలు చెప్పి వివాహం వరకు తీసుకువెళతారని, ఈ లోపు వారి నుండి అందినకాడికి డబ్బును దోచుకుని, బాధితులు తిరగబడితే తప్పుడు కేసులు పెట్టి వేధించేవారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది పురుషులను మోసం చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకుని పరారయ్యారని బాధితులు గొల్లు మన్నారు.. ఇటీవల నిత్య పెళ్ళి కూతురు బేతి వీర దుర్గా నీలిమపై కేసులు నమోదు కావడంతో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. సోమవారం నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బయటకు వచ్చని వారు చాలా తక్కువేనని, పరువు కోసం చాలా మంది బయటకు రాకపోవడంతో నిత్యపెళ్లికూతురు, ఆమె కుటుంబం ఇదే పనిగా పెట్టుకుని ఎంతో మంది జీవితాలతో ఆడుకుంటున్నారని వారు వాపోయారు.

# భారత్ భూభాగాలను తప్పు చూపించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ,జూన్ 24, (న్యూస్ పల్స్) ఇటీవల సోషల్ మీడియాలో, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్ వీడియోల ద్వారా, భారత రాజకీయ పార్టీలపై భౌగోళిక తప్పిదాలకు సంబంధించిన ఆరోపణలు వైరల్ అవుతున్నాయి. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ భారతదేశ భౌగోళిక సరిహద్దులను తప్పుగా చూపించిందనే విమర్శలను లేవనెత్తుతుంది.సోషల్ మీడియా పోస్టుల ప్రకారం, కాంగ్రెస్ పార్టీ బెలగావి, తెలంగాణలో నిర్వహించిన కార్యక్రమాలలో భారతదేశ భౌగోళిక మ్యాప్‌ను తప్పుగా చిత్రీకరించిందని ఆరోపణలు వచ్చాయి. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ , అక్సాయ్ చిన్ లాంటి ప్రాంతాలను పాకిస్తాన్ లేదా చైనా భాగంగా చూపించినట్లు విమర్శలు ఉన్నాయి. ఈ ఆరోపణలు రాజకీయ ప్రత్యర్థులు, సోషల్ మీడియా వినియోగదారులచే విస్తృతంగా ప్రచారం చేయబడ్డాయి. అయితే, ఈ ఆరోపణలు పూర్తిగా వాస్తవమా లేక రాజకీయ కోణంలో వక్రీకరించబడినవా అనేది తెలియాల్సిన అవసరం ఉంది.భారతదేశ భౌగోళిక సరిహద్దులు రాజకీయంగా సున్నితమైన అంశం. ఈ సమస్యను రాజకీయ పార్టీలు తమ ప్రత్యర్థులపై దాడి చేయడానికి ఉపయోగించడం కొత్తేమీ కాదు. కాంగ్రెస్‌పై వచ్చిన ఈ ఆరోపణలు ఆ పార్టీ జాతీయవాద ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నంగా కనిపిస్తాయి. అటువంటి విమర్శలు సోషల్ మీడియా ద్వారా వేగంగా వ్యాప్తి చెందుతాయి, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో, ఇవి యువతను త్వరగా ఆకర్షిస్తాయి. ఈ ఆరోపణలు కాంగ్రెస్‌కు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే అవకాశాన్ని కల్పిస్తాయి, ముఖ్యంగా జాతీయ భద్రత, సమగ్రత వంటి .సోషల్ మీడియా, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్, రాజకీయ సందేశాలను వేగంగా వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ వీడియోలు తరచుగా సంక్షిప్తంగా, ఆకర్షణీయంగా ఉంటాయి, కానీ వాటిలోని సమాచారం ఎంతవరకు వాస్తవమో పరిశీలించడం కష్టం. ఎక్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో చర్చలు ఈ ఆరోపణలను మరింత ఊతం ఇస్తున్నాయి, కానీ అవి తరచుగా ధృవీకరించని సమాచారంపై ఆధారపడతాయి. ఇటువంటి వివాదాలు రాజకీయ ధ్రువీకరణను పెంచుతాయి. ప్రజలలో తప్పుడు అవగాహనలను సృష్టించే అవకాశం ఉంది.ఈ ఆరోపణలు ఎంతవరకు నిజమో తెలుసుకోవడానికి, కాంగ్రెస్ ఉపయోగించిన మ్యాప్‌ల యొక్క అధికారిక ఆధారాలు, సందర్భాన్ని పరిశీలించాలి. ఒకవేళ తప్పు జరిగి ఉంటే, అది ఉద్దేశపూర్వకమా లేక పొరపాటా అనేది స్పష్టం కావాలి. ఒక ప్రముఖ రాజకీయ పార్టీ భౌగోళిక సరిహద్దుల విషయంలో తప్పు చేసిందనే ఆరోపణ గంభీరమైనది, కానీ దానిని రాజకీయ లాభం కోసం ఉపయోగించడం కూడా సాధారణం. వాస్తవాలు లేకుండా విమర్శలు చేయడం లేదా రక్షణ చేయడం రెండూ సమస్యాత్మకం.

# రెంటపాళ్ల పాటు ఘటనలో తప్పెవరిది...

గుంటూరు, జూన్ 24, తప్పా.. తప్పున్నర..! మనం మామూలుగా తప్పు చేసినప్పుడు వాళ్లని మందలించడానికి ఉపయోగించే ఓ మాట..! ఇప్పుడు దాని గురించి మనం మాట్లాడుకోవాల్సిన సందర్భం వచ్చింది. ఐదు రోజుల కిందట జగన్ మోహనరెడ్డి పర్యటన సందర్భంగా జరిగిన ఓ దుర్ఘటనకు దీనికి సంబంధం ఉంది. వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహనరెడ్డి వాహనం కింద పడి ఓ వ్యక్తి చనిపోయిన వీడియో ఒకటి తిరుగుతోంది. ఆ పార్టీని టార్గెట్ చేస్తూ.. వచ్చే వీడియో నిజమా.. అబద్ధమా??అన్న అనుమానాలు జనాలకు వచ్చాయి. అంతకంటే ముందు పోలీసులు మరో వాహనం కింద పడి ఓ వ్యక్తి చనిపోయినట్లు చెప్పారు. ఇప్పుడు.. నేరుగా జగన్ వాహనం కిందనే పడ్డట్లు కేసు నమోదు చేశారు.ఈ వీడియో నిజం అయితే పోలీసులు ముందుగా వేరేలా ఎందుకు చెప్పారు?? ఇది ఫ్యాబ్రికేటేడా అన్న అనుమానాలు జఅఖ వ్యక్తం చేస్తోంది. పోలీసులు ముందుగా తప్పు చేశారు అంటోంది.. ఒక వేళ పోలీసులు నిర్ధారించుకోకపోవడం తప్పైనా? తెలిసీ ఆ విషయాన్ని జూఖీఅఖ దాచిపెట్టడం తప్పున్నర అనే వాదన ఉంది. ఈ విషయంలో వైసీపీ చేసింది ఇంకా పెద్ద తప్పు అని ప్రభుత్వం టీడీపీ వర్గాలు అంటున్నాయి. ఈ డిబేట్ కు దారితీసిన పరిస్థితులేంటో ఓ సారి డీకోడ్ చేద్దాం..ఈనెల 18వ తేదీన వైఎస్ జగన్ మోహనరెడ్డి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో చనిపోయిన తమ కార్యకర్త విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్లారు. భారీగా వాహనాలతో ? జనాలతో వెళ్లేందుకు పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదు. కాన్వాయ్‌లో మూడు వాహనాలకు.. 100 మంది వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు. అయితే జగన్ పర్యటనకు భారీ ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. ఇందులో ఏటుకూరు బైపాస్‌లో రోడ్డులో జగన్ కాన్వాయ్ వెళుతుండగా.. భారీగా తోపులాట జరిగి వాహనం కింద పడి ఒకరు.. తొక్కిసలాటలో మరో చోట మరో వ్యక్తి చనిపోయారు. కాన్వాయ్‌లో ప్రైవేట్ వాహనం తగిలి వ్యక్తి చనిపోయారని గుంటూరు పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఆ కార్యక్రమంలో రప్పా రప్పా ప్లకార్డులు.. వాటిపై కేసులు , నరుకుతాం.. అనే ప్లకార్డులకు ఆ తర్వాత రోజు “అయితే తప్పేంటి” జగన్ మోహనరెడ్డి సమర్థింపులు ఇవన్నీ పాత విషయాలే.. ఇప్పుడు కొత్త సంగతేంటంటే.. ఆ రోజు కార్యకర్త చనిపోయింది ప్రైవేట్ వెహికిల్ కింద పడి కాదు.. జగన్ కారు కిందనే అని..!

వీడియో–1: . జగన్ పర్యటనలో చనిపోయిన ఇద్దరిలో ఒకరు కాన్వాయ్‌లో వాహనం తగిలి చనిపోయారని పోలీసులు చెప్పారు. కానీ ఇప్పుడు జగన్ మోహనరెడ్డి ప్రయాణిస్తున్న వాహనం కిందనే ఆ వ్యక్తి పడిపోయినట్లుగా ఓ వీడియో బయటకు వచ్చింది. దీని ఆధారంగానే ఈ కేసులో జగన్ వాహనాన్ని నడిపిన డ్రైవర్ ను o1, జగన్ ను o2, వాహనం కొన్న ఆయన గూఆ,జగన్ ఖం, పల్నాడు పర్యటనకు ఇన్ చార్జులుగా ఉన్న పేర్నినాని, విడుదల రజినీపై కేసులు నమోదయ్యాయి.

జగన్ ఓవైపు జనాలకు అభివాదం చేసుకుంటూ.. వెళ్తున్నారు. వాహనం నెమ్మదిగా మూవ్ అవుతోంది. బ్యానెట్‌పై మరో వ్యక్తి ఉన్నారు. జనాలు విపరీతంగా ఉండటంతో వాహనం కింద ఎవరైన పడే విషయం గుర్తించే పరిస్థితి లేదు.

సంఘటన జరిగిన 5 రోజుల తర్వాత ఈ వీడియో ఇప్పుడు ఎందుకు వచ్చింది. జగన్ వాహనం కింద మనిషి పడితే.. కాన్వాయ్‌లో ఇతర వాహనం అని ఎందుకు చెప్పారు.

జగన్ పర్యటనలో రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఎందుకు లేరు. వాహనం కింద మనిషి పడితే దానిని ఎ?ందుకు సరిగ్గా రిపోర్టు చేయలేదు.

వాహనం కింద మనిషి పడితే అందులో ప్రయాణించే వ్యక్తులపై కేసు పెడతారా.. డ్రైవర్ పైన పెడతారా..

ఆ వీడియో కేవలం కొన్ని సెకన్లు మాత్రమే ఎందుకుంది.. దానికి ముందూ వెనుకా ఎందుకు లేదు.. ఇది ంఎ జనరేటేడ్ వీడియో ఎందుకు కాదు.. ?

వైఎస్సార్సీపీ సంధిస్తున్న ప్రశ్నలు... ఈ వీడియోలో జగన్ మోహనరెడ్డి వాహనం కింద మనిషి పడటానికి ముందు.. కొంతమంది వ్యక్తులు గట్టిగా అరుస్తూ.. డ్రైవర్‌ను హెచ్చరిస్తున్న విజువల్స్ ఉన్నాయి. అప్పటికే వాహనం సింగయ్య పైకి ఎక్కి ఉండొచ్చు.. దానిని వెనక్కు వెళ్లమని చెబుతున్న విజువల్స్ ఉన్నాయి.

యాక్సిడెంట్ జరిగే సమయంలో వారికి తెలియక పోయినా.. జరిగిన తర్వాత కచ్చితంగా తెలిసే అవకాశం ఉంటుంది,.

అలా ఓ వ్యక్తి వాహనం కింద పడిపోతే.. నిర్లక్ష్యంగా వదిలి ఎలా వెళ్లారు. కాన్వాయ్‌లోని వాహనం ద్వారా ఎందుకు ఆసుపత్రికి తీసుకెళ్ల లేదు.

తమ వాహనం కింద పడి వ్యక్తి చనిపోతే బాధ్యతాయుతమైన వ్యక్తులుగా అది తమ వెహికిల్ అన్న విషయాన్ని పోలీసులకు ఎందుకు చెప్పలేదు

జగన్ ర్యాలీకి అనుమతి లేదు.. అలాంటప్పుడు.. ఆయన వాహనానికి రక్షణగా పోలీసులను ఎందుకు ఏర్పాటు చేస్తారు.. పైగా గుంటూరు దగ్గర నుంచి సత్తెనపల్లి వరకూ 50 కిలోమీటర్లు రోప్ పార్టీ ఏర్పాటు ఎందుకు చేస్తారు.. ? అది ప్రాక్టికల్‌గా సాధ్యం కాదు.. ఆయనకు ఆ ప్రోటోకాల్ కూడా లేదు ఇదీ టీడీపీ అనుకూలంగా ఉండేవారు.. జగన్ చేసింది తప్పు అని వాదించే వాళ్లు చేస్తున్న వాదనలు.మొత్తం మీద చూస్తే.. ఈ పర్యటనలో ప్రమాదం అన్నది అనుకోకుండానే జరిగింది. బహుశా ఆ విషయాన్ని ఆ సమాయనికి జగన్ గుర్తించేందుకు అవకాశం లేదు. కానీ.. వాహనం కింద నుంచి మనిషిని తీసినప్పుడు... కనీసం డ్రైవర్‌కు .. అతని ద్వారా ఆయనకు తెలిసే అవకాశం ఉంది. అప్పటికప్పుడు కాకపోయినా.. ఆ రోజు సాయంత్రానికైనా తెలిసే అవకాశం ఉంది. ఇది తెలిసి కూడా పోలీసులకు తమ వాహన ప్రమాదంలో వ్యక్తి చనిపోయాడని ఎందుకు చెప్పలేదు అన్నది అసలైన ప్రశ్న.ఈ ప్రమాదం జరిగిన రోజు.. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ కాన్వాయ్‌లోని ఓ ప్రైవేట్ వెహికిల్ తగిలి వ్యక్తి చనిపోయాడని చెప్పారు. ఈ విషయాన్ని సరిగ్గా నిర్ధారించుకోవడంలో వారు పూర్తిగా ఫెయిల్. అలాగే పబ్లిక్ గా జరిగిన ఓ ప్రమాదంలో అసలు నిజం ఏంటన్నది 5రోజుల వరకూ చెప్పలేకపోవడం ప్రభుత్వం ఫెయిల్యూర్.. ఇంటెలెజెన్స్ ఈ విషయంపై అదే రోజు నివేదిక ఇచ్చిందో లెదో తెలీదు.. ఇవ్వకపోతే వాళ్లకూడా ఫెయిల్యూర్ అనాలి. విషయాన్ని సరిగ్గా ముందే గుర్తించకపోవడంలో పోలీసుల తప్పు ఉందన్నది నిజమే.. కానీ దానిని తమకు అనుకూలంగా వైఎస్సార్సీపీ వాడుకోలేదా అన్న విమర్శలు వస్తున్నాయి. అందుకే వారిపై కేసులు నమోదయ్యాయి. ఉద్దేశ్య పూర్వకంగా ఓ యాక్సిడెంట్ కేసును దాచిపెట్టారన్న దానిపైనే కేసులు నమోదు చేశారు.అన్ని వీడియోలు పరిశీలించిన తర్వాత ముందుగా నమోదు చేసిన కేసులో సెక్షన్లు మార్చారు. మొదట భారత న్యాయ సంహిత ఃఔ 106 (1) కింద నమోదు చేసిన కేసును ఃఔ 105 గా మార్చారు. ఃఔ 105, 49కింద కేసు నమోదు చేశారు. దీనిని కల్పబుల్ హోమిసైడ్ అబీశ్రీజూజీఎశ్రీవ ఊనీఎతిఇతిటవ అంటే ఓ వ్యక్తి మరణానికి కారణం అవ్వడం.. మర్డర్ చేయాలన్న తలంపుతో కాదు కానీ.. ఓ వ్యక్తి మరణానికి తెలిసి కూడా కారణమవ్వడం కింద పరిగణిస్తారు. సెక్షన్ 49 అనేది ఓ వ్యక్తి నేరపూరిత చర్య చేయడానికి తెలిసీ సహకరించడం కింద పరిగణిస్తారు. నేరంతో నేరుగా సంబంధం లేకున్నా.. నేరం చేయడానికి సహకరించారని.. నేరం చేసిన వ్యక్తికి అర్హమైన శిక్షనే వీళ్లకూ వర్తింపచేయాలని ఈ సెక్షన్ చెబుతుంది.ఇక రాజకీయంగా టీడీపీ అయితే తన వాహనం కింద పడి మనిషి చనిపోయిన విషయం బయట వాళ్లకు అర్థం కాలేదు. కానీ ఆ వాహనాన్ని నడిపిన డ్రైవర్‌కు తెలుస్తుంది కదా.. తెలిసీ అదే రీతిలో యాత్ర ఎలా సాగించారు. కనీసం ఆ కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదు... ? అని ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే జగన్ వాహనం డ్రైవర్ ఎందుకు తన వాహనాన్ని పోలీసులకు సరెండర్ చేసి లొంగిపోలేదు.. ? పోలీసులు పొరపాటున మరో వాహనం పేరు చెప్పినా సరే.. బాధ్యతాయుతంగా వ్యవహరించి లొంగిపోవాలి కదా.. అని ప్రశ్నిస్తున్నారు. మొదటి రోజు జగన్ కు కూడా ఈ విషయం తెలిసి ఉండకపోవచ్చు.. కానీ ఈ ఐదు రోజుల్లో కచ్చితంగా ప్రమాదం జరిగింది తన వాహనం ద్వారానే అని తెలిస్తుంది. తెలిసీ ఎందుకు దాచారు అన్నది ప్రధానమైన ప్రశ్న. ఇప్పుడు దానికి వైసీపీ సమాధానం ఇవ్వలేకపోతోంది

# లడ్డూ కష్టాలకు ఫుల్ స్టాప్...

తిరుమల, జూన్ 24, తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది. భక్తులకు లడ్డూ కష్టాలు తొలగించేందుకు కియోస్క్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దర్శన టికెట్ లేదా ఆధార్ నెంబర్ ను కియోస్క్ మిషన్ లో ఎంటర్ చేసి అక్కడ కనిపించే క్యూఆర్ కోడ్ పై పేమెంట్ చేస్తే రసీదు వస్తుంది. అది తీసుకెళ్లి కౌంటర్ లో అందిస్తే లడ్డూలు పంపిణీ చేస్తారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుని భక్తుల సేవలు మరింత సులభతరం చేసే విధంగా టీటీడీ వినూత్న ఏర్పాట్లు చేసింది. తిరుమలలో లడ్డూ కౌంటర్ల వద్ద కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసింది. సాధారణంగా లడ్డూ ప్రసాదం కావాలంటే నేరుగా కౌంటర్ వద్దకు వెళ్లి ఆధార్ కార్డ్ లేదా దర్శన టికెట్లు చూపించి భక్తులు లడ్డూలు తీసుకునే వారు. అయితే, టీటీడీ నూతన విధానం తీసుకొచ్చింది. ప్రయోగాత్మకంగా 5 కియోస్క్ మెషీన్లను లడ్డూ కౌంటర్ల దగ్గర ఏర్పాటు చేసింది.ఈ మెషిన్ లో భక్తులు తమ దర్శన టికెట్ టోకెన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత వారికి క్యూఆర్ కోడ్ వస్తుంది. దాన్ని ఫోన్ లో స్కాన్ చేయడం ద్వారా పేమెంట్ చేయాలి. ఆ తర్వాత ఒక స్లిప్ వస్తుంది. దాన్ని కౌంటర్ లో చూపిస్తే లడ్డూలు ఇస్తారు. దర్శన టికెట్ లేని భక్తులు సైతం లడ్డూలను పొందొచ్చు. అలాంటి భక్తులు తమ ఆధార్ నెంబర్ ను కియోస్క్ మెషిన్ లో నమోదు చేసి రెండు లడ్డూలను పొందొచ్చు. ఈ కొత్త సిస్టమ్ ని టీటీడీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ విధానం అన్నప్రసాదంలో ఉంది. డోనర్లు 99వేల రూపాయల వరకు నేరుగా డొనేషన్ చేసుకునే విధంగా ఇలాంటి కియోస్క్ మిషన్లు పెట్టింది.తాజాగా తిరుమల లడ్డూ కౌంటర్లలో కూడా కియోస్క్ మిషన్లను టీటీడీ ఏర్పాటు చేసింది. భక్తులు మరింత సులభతరంగా లడ్డూలు పొందే అవకాశం ఉందని టీటీడీ అంటోంది. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రస్తుతం 5 కియోస్క్ మిషన్లు ఏర్పాటు చేశారు. భక్తులు వీటి ద్వారా లడ్డూలు పొందుతున్నారు. కొన్ని రోజుల పాటు దీన్ని పరిశీలన చేసి ఇందులో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేసే విధంగా టీటీడీ దృష్టి పెట్టింది. అన్నప్రసాదం కేంద్రంలో డొనేషన్లు సమర్పించడానికి, లడ్డూలు పొందడానికి కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసిన టీటీడీ త్వరలో గదులు పొందడానికి కూడా కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

# ఫోన్ ట్యాపింగ్ గుట్టు విప్పేసారా...

హైదరాబాద్, జూన్ 24, తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితులైన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుల వాంగ్మూలాలు దర్యాప్తును మరింత ఆసక్తికరంగా మార్చాయి. తాజాగా విచారణలో ప్రణీత్‌రావు అసలు గుట్టు విప్పారు.ప్రణీత్ రావు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, 2018 నుంచే తెలంగాణలో రాజకీయ నాయకులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లను అనధికారికంగా ట్యాప్ చేసినట్లు వెల్లడైంది. నాలుగేళ్ల కాలంలో వేల సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేయబడ్డాయి. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన నిఘా కార్యకలాపాల తీవ్రతను సూచిస్తుంది. ఈ విషయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది, ఎందుకంటే ఇది గోప్యతా హక్కుల ఉల్లంఘనతో పాటు, రాజకీయ దురుద్దేశాలను సూచిస్తుంది.ప్రణీత్ రావు వెల్లడించిన మరో కీలక అంశం ఏమిటంటే, ట్యాప్ చేసిన ఫోన్ సంభాషణల డేటాను పెన్ డ్రైవ్‌లో కాపీ చేసి ప్రభాకర్ రావుకు అందించినట్లు తెలిపాడు. ఈ డేటా ఎవరికి చేరిందనే విషయంపై ప్రణీత్ రావు తనకు తెలియదని చెప్పడం దర్యాప్తులో కొత్త సందిగ్ధతను సృష్టించింది. ఈ పెన్ డ్రైవ్ ఎవరి చేతుల్లోకి వెళ్లింది, దాని ద్వారా ఎలాంటి సమాచారం ఉపయోగించబడింది అనే ప్రశ్నలు ఇప్పుడు సిట్ దర్యాప్తు దృష్టిలో కీలకంగా మారాయి.ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ప్రణీత్ రావు మరియు ప్రభాకర్ రావులను విడివిగా విచారిస్తోంది. ప్రణీత్ రావు తన చర్యలన్నీ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగాయని చెబుతుండగా, ప్రభాకర్ రావు తాను ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, అన్నీ అప్పటి డీజీపీ సూచనల మేరకే జరిగాయని వాదిస్తున్నాడు. ఈ విరుద్ధమైన వాంగ్మూలాలు దర్యాప్తును మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. సిట్ ఇప్పుడు ఈ డేటా బదిలీ గొలుసు ఎక్కడిదాకా వెళ్లిందనే దానిపై దృష్టి సారించింది.ఈ కేసు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చను రేపుతోంది. కొందరు రాజకీయ నాయకులు, ముఖ్యంగా బీజేపీ నేత బండి సంజయ్, ఈ ట్యాపింగ్ వ్యవహారం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఆరోపిస్తున్నారు. అయితే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా చిత్రీకరిస్తూ, దర్యాప్తును ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ రాజకీయ ఒత్తిళ్లు సిట్ దర్యాప్తును మరింత సవాలుగా మార్చాయి.సిట్ దర్యాప్తు ఇప్పుడు పెన్ డ్రైవ్ గమనాన్ని గుర్తించడంపై కేంద్రీకరించింది. ఈ డేటా ఎవరి చేతుల్లోకి వెళ్లింది, దానిని ఎలా ఉపయోగించారు అనే విషయాలు ఈ కేసు యొక్క తదుపరి దశను నిర్ణయిస్తాయి. అదనంగా, రివ్యూ కమిటీ నుంచి అనుమతులు ఎలా పొందారు, మావోయిస్టు ముసుగులో ఎలా ట్యాపింగ్ జరిగింది అనే అంశాలపై కూడా సిట్ ఆరా తీస్తోంది. ఈ కేసు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు లేదా రాజకీయ నాయకుల వరకు చేరే అవకాశం ఉంది, ఇది రాజకీయ రంగంలో మరింత గందరగోళాన్ని సృష్టించవచ్చు.

# నెల తర్వాతే నోటిఫికేషన్

హైదరాబాద్, జూన్ 24, : తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ఈ అంశంపై కోర్టులో జరిగిన వాదనల్లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు మరో అరవై రోజుల సమయం కావాలని కోరింది. వాదనల్లో ప్రభుత్వం ఎన్ని రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. దానికి అరవై రోజుల గడువు కోరింది. గతంలో జరిగిన విచారణల్లో గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఎందుకు నిర్వహించలేదని హైకోర్టు ప్రశ్నించింది. వాదనలు పూర్తి కావడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. తెలంగాణలో జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీల ఎన్నికల్లో జాప్యంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. గతంలోనే విచారణ జరిగింది. జనవరి 30, 2025న జరిగిన విచారణలో, హైకోర్టు బెంచ్ పంచాయతీ రాజ్ శాఖను మూడు వారాలలో సమాధానం దాఖలు చేయాలని ఆదేశించింది. కొంత జాప్యం తర్వాత ఇప్పుడు మళ్లీ విచారణకు వచ్చింది. గత విచారణలో ప్రభుత్వం ఫిబ్రవరిలోపు ఎన్నికుల నిర్వహిస్తామని చెప్పింది.కానీ ఫిబ్రవరి ముగిసిపోయి మరో నాలుగు నెలలు గడిచిపోయినా ఎన్నికలు నిరవహించలేదు. ఇప్పుడు మరో అరవై రోజుల సమయం కావాలని ఎన్నికల కమిషన్ హైకోర్టుకు తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దెబ్బతీస్తోందని పిటిషనర్ విచారణలో వాదించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సంవత్సరాలుగా నిర్వహించకపోవడం వల్ల సంబంధిత గ్రామాలకు సంక్షేమ కార్యకలాపాలు అందకుండా పోయాయని పిల్‌లో వాదించారు.

# అమరగానం... ఏమైంది...

విశాఖపట్టణం, జూన్ 24, వైసీపీలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విపక్షాలపై ఒంటికాలు మీద లేచే గుడివాడ అమర్ నాథ్, ఇప్పుడు నోటికి అచితూచి పని చెబుతున్నారట.

అసలు మీడియా ముందుకు రావడానికి కూడా ఇష్టపడట్లేదట. వైసీపీ ఘోర పరాజయం తర్వాత పార్టీ తరపున మీడియా ముందుకు వచ్చి వాయిస్ వినిపించే అతి కొద్దిమంది నేతల్లో గుడివాడ ఒకరిగా ఉంటూ వచ్చారు.ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు, సమస్యలు, రాష్ట్రస్థాయి అంశాలపై కూడా గుడివాడ అమర్ విశాఖ నుంచే గళం వినిపించేవారు. అయితే కొద్ది రోజులుగా ఆయన పూర్తిగా సైలెంట్ అయ్యారు. అసలు పార్టీలో ఉన్నారా.? లేరా అన్నట్లుగా మారిపోయింది ఆయన తీరు. పార్టీతో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న గుడివాడ తీరును చూసి ఆయన వెంట తిరిగే కొద్దిమంది నేతలే ఆశ్చర్యపోతున్నారట. సొంత పార్టీ నేతలే ఆయన సినిమా అయిపోయిందని చర్చించుకుంటున్నారట.పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత ఆప్తుడుగా చెప్పుకునే గుడివాడ అమర్నాథ్ ఇప్పుడు పార్టీకి టచ్ మీ నాట్ అన్నట్లుగా ఉండటానికి కారణాలేంటనే దానిపై రాజకీయవర్గాలలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. దీని వెనుక అత్యంత బలమైన కారణాలే ఉన్నాయట. రెండున్నరేళ్ల పాటు మంత్రి పదవి అనుభవించిన గుడివాడ అమర్‌నాథ్ పార్టీ అధినేత జగన్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన వర్గీయులే చెబుతున్నారు.తాను కోరుకున్న నియోజకవర్గానికి తనను ఇంచార్జ్‌గా నియమించలేదన్న అసంతృప్తి ఆయనలో బాగా పెరిగిపోయిందంటున్నారు.

అందుకే అధినేత జగన్‌పై గుడివాడ అమర్ తీవ్ర అసహనంతో ఉన్నారని విశాఖ వైసీపీలో చర్చ జరుగుతోంది. అందుకే పార్టీ ఆఫీస్ ముఖం కూడా చూడటం లేదట గుడివాడ అమర్. ఇందుకు కారణం ఆయన కోరుకున్న విశాఖ నగర నియోజకవర్గ ఇంచార్జ్ పదవి దక్కకపోవడమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.గత ఎన్నికల్లో గుడివాడ అమర్నాథ్ గాజువాక నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గాజువాక నుంచి టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ గుడివాడ అమర్‌పై విజయం సాధించారు. దీంతో ఆయన ఏకంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడయ్యారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే గుడివాడ అమర్ విశాఖలో వాలిపోయారు. విశాఖ నగర పరిధిలో ఏదో ఒక నియోజకవర్గాన్ని తనకు అప్పగిస్తారని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.కానీ జగన్ మాత్రం గుడివాడకు విశాఖ నగరం, రూరల్ కూడా కాకుండా చోడవరం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. దీంతో గుడివాడ తీవ్ర అసంతృప్తికి గురయ్యారట. అక్కడితో ఆగకుండా విశాఖ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి కూడా గుడివాడను పీకేశారు జగన్. ఇది తనకు పొమ్మనలేక పొగపెట్టినట్లేనని భావిస్తున్నారట అమర్. 2019 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పోటీ చేసి గెలిచి మంత్రిగా ఉన్న ఆయనను ఆ నియోజకవర్గ నుంచి తప్పించి చివరి నిమిషంలో గాజువాక టికెట్ ఇవ్వడమే అవమానంగా ఫీల్ అవుతుంటే..ఎన్నికల తర్వాత గాజువాక ఇంచార్జ్ గానైనా కొనసాగించకుండా, జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు కూడా లేకుండా చేయడంతో..తీవ్ర నిరాశలో ఉన్నారట గుడివాడ.అందుకే పార్టీకీ, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సైలెంటైపోయారని టాక్ వినిపిస్తోంది. మంత్రిగా ఉన్నప్పుడు సీనియర్లను కూడా లెక్కచేయకపోవడం, తనంతటి వాడే పార్టీలో లేదు అన్నట్లుగా బిహేవ్ చేయడంతోనే..గుడివాడకు గ్రౌండ్ పాలిటిక్స్ తెలుసొచ్చేలా చేయడానికే పార్టీ స్కెచ్ వేసిందని అంటున్నారు. అసంతృప్తిలో ఉన్నప్పటికీ మళ్లీ పాత రోజులు వస్తాయని గంపెడు ఆశలతో ఎదురు చేస్తున్నారట గుడివాడ. ఆయన ఆశలు నెరవేరుతాయో లేదో చూడాలి మరి.

# జగన్ ఎమెర్జెన్సీ మీటింగ్...

కడప, జూన్ 24, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తోంది కూటమి. కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు ఆ పార్టీ నేతలు. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి సైతం కూటమిని టార్గెట్ చేస్తున్నారు. తాజాగా జగన్మోహన్ రెడ్డి పల్నాడు పర్యటనలో సింగయ్య అనే వైసిపి కార్యకర్త మృతి రాజకీయ రంగు పులుముకుంది. జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీ కొట్టి సింగయ్య మృతి చెందాడని పోలీసులు నిర్ధారించారు. అందుకు సంబంధించి వీడియో ఒకటి బయటకు రావడంతో జగన్మోహన్ రెడ్డి పై కేసు నమోదు అయింది. ఆయనపై మోపిన సెక్షన్లు కూడా ఆందోళనకరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో జగన్మోహన్ రెడ్డి సమావేశం అయ్యారు. చాలా విషయాలపై చర్చించారు. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న నేతలతో చర్చలు జరిపారు. ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్య నేతలతో సమావేశం జరపాలని నిర్ణయించారు.పల్నాడు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత విగ్రహ ఆవిష్కరణకు జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనల సందర్భంగా ఎదురైన పరిణామాల దృష్ట్యా కొన్ని ఆంక్షలు విధించారు ఏపీ పోలీసులు. కేవలం 11 వాహనాలతో కాన్వాయ్ గా వెళ్లాలని.. 100 మందితో విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవాలని సూచించారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం తాడేపల్లి నుంచి 50 వాహనాలతో కాన్వాయ్ గా వెళ్లారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భారీగా జన సమీకరణ చేశారు. ఈ తరుణంలోనే సింగయ్య మృతి చెందడం సంచలనంగా మారింది. అందుకు సంబంధించి వీడియోలు సైతం బయటకు వచ్చాయి. అయితే ఆ వీడియోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సృష్టించినవని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు అనుమానిస్తున్నారు. పోలీసులు మాత్రం కఠిన సెక్షన్లు నమోదు చేశారు. నాన్ బెయిలబుల్ కింద అరెస్టులు చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇది జీవిత ఖైదుకు సంబంధించిన సెక్షన్లు అని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యులు తాడేపల్లి కార్యాలయానికి హాజరుకావాలని సమాచారం ఇచ్చారు.జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కూటమి ప్రభుత్వం పాలు కదుపుతోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో జగన్మోహన్ రెడ్డి అరెస్టు తప్పదని ప్రచారం సాగుతోంది. అందుకే జగన్ పునరాలోచనలో పడ్డారు. పార్టీ ముఖ్య నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. ఉద్దేశపూర్వకంగానే జగన్మోహన్ రెడ్డి చుట్టూ కుట్ర జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయి. జగన్ బయటకు వస్తుండడంతో జనాదరణ పెరిగిందని.. దానిని నియంత్రించేందుకే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు జూలై 8న వైయస్సార్ జన్మదినం. ఆరోజు ఇడుపాలపాయలో నివాళులు అర్పించేందుకు జగన్ వెళ్ళనున్నారు. అదే రోజు నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడతారని తెలుస్తోంది. అందుకే పార్టీ ముఖ్యులతో ముందుగా సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనకు ఏనాడో వెళ్లాల్సి ఉంది. సంక్రాంతి కంటే ముందే జిల్లాల పర్యటనకు సంబంధించి కీలక ప్రకటన చేశారు జగన్ మోహన్ రెడ్డి. కానీ జిల్లాల పర్యటనకు వెళ్లలేదు. ఆ విషయంలో కాలయాపన జరుగుతోంది. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తుంటే జనాల ఆదరణ కనిపిస్తోంది. ఇటువంటి సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే మంచి ప్రయోజనం ఉంటుందని ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు జగన్మోహన్ రెడ్డిని నియంత్రించేందుకు అనేక రకాల కేసులను కూటమి తెరపైకి తెస్తోందన్న అనుమానాలు ఉన్నాయి. సరిగ్గా ఇదే సమయంలో ప్రజల మధ్యకు వెళితే వారి ఆదరణ తప్పకుండా లభిస్తుందని ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే ఈనెల 25న జరగనున్న కీలక సమావేశంలో జగన్మోహన్ రెడ్డి చాలా అంశాలపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.

# నీరసపడిన అధికార పార్టీ సోషల్ మీడియా

హైదరాబాద్, జూన్ 24, (న్యూస్ పల్స్)2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికలు అత్యంత చురుకుగా, ఉత్సాహభరితంగా కనిపించాయి.ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. డిజిటల్ యుగంలో పార్టీల గెలుపు ఓటములు, పథకాల అమలు, ఇతర అంశాలన్నీ సోషల్ మీడియా ద్వారానే ప్రజలకు చేరుతున్నాయి. దీంతో నేతల పనితీరుకు సోషల్ మీడియా కొలమానంగా మారింది. 2023 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు, బీఆర్ఎస్ ఓటమికి సోషల్ మీడియా కీలక పాత్ర పోసించింది. అయితే ఇప్పుడు అధికార కాంగ్రెస్ సోషల్ మీడియా బలహీనపడింది.2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికలు అత్యంత చురుకుగా, ఉత్సాహభరితంగా కనిపించాయి. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో, కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు, ప్రజల సమస్యలను హైలైట్ చేయడం, పార్టీ హామీలను ప్రచారం చేయడంలో నిరంతరం కృషి చేశాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, సోషల్ మీడియా వారియర్స్ నిమిషం నిమిషం కొత్త వ్యూహాలతో ప్రత్యర్థి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పై దాడి చేశారు. ట్విట్టర్ (ఇప్పుడు ఎక్స్), ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో వీడియోలు, మీమ్స్, గ్రాఫిక్స్, లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పరచుకున్నారు. ఈ కాలంలో, సోషల్ మీడియా యాక్టివిస్టులు పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి, ఎన్నికల విజయంలో కీలక పాత్ర పోషించారు.2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, సోషల్ మీడియా వేదికల ఉత్సాహంలో మార్పు కనిపిస్తోంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత, సోషల్ మీడియా ద్వారా ప్రజలతో సంబంధం కొనసాగించడంలో కొంత నీరసం కనిపిస్తోంది. ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉండగా చూపిన చొరవ, ప్రభుత్వంలోకి వచ్చాక కొంత తగ్గినట్లు ఎక్స్‌లో కొన్ని పోస్టులు సూచిస్తున్నాయి. ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలను ప్రచారం చేయడంలో సోషల్ మీడియా బృందాలు కొంత వెనుకబడినట్లు విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రత్యర్థులు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండగా, కాంగ్రెస్ ఈ విషయంలో వ్యూహాత్మకంగా స్పందించడంలో వెనుకబడినట్లు కనిపిస్తోంది.ఎన్నికల విజయంలో సోషల్ మీడియా వారియర్స్ శ్రమ అపారమైనది. వీరు గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు పార్టీ సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. అయితే, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటుతున్నా, ఈ కార్యకర్తలకు తగిన గుర్తింపు, పదవులు లభించకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిద్రాహారాలు మాని పనిచేశారని, కానీ అధికారంలోకి వచ్చాక వారి కృషిని పార్టీ నాయకత్వం గుర్తించడం లేదనే ఆవేదన స్పష్టంగా కనిపిస్తోంది. ఇది పార్టీలో అంతర్గత అసంతృప్తిని పెంచే అవకాశం ఉంది.ప్రభుత్వంలో ఉన్నప్పుడు సోషల్ మీడియా వ్యూహం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కంటే భిన్నంగా ఉండాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా కీలకం. ఉదాహరణకు, ఆరు గ్యారంటీల అమలు, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయవచ్చు. అయితే, ప్రస్తుతం ఈ దిశలో చురుకైన ప్రయత్నాలు కొరవడినట్లు కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్‌పర్సన్ సుప్రియా శ్రీనాటే నాయకత్వంలో ప్లాట్‌ఫారమ్‌లు బలోపేతమైనప్పటికీ, రాష్ట్ర స్థాయిలో ఇదే స్థాయి చురుకుదనం కనిపించడం లేదుసోషల్ మీడియా కార్యకర్తలకు పదవులు, గుర్తింపు ఇవ్వడం కేవలం వ్యక్తిగత ప్రయోజనం కోసం మాత్రమే కాదు, పార్టీని బలోపేతం చేయడానికి కూడా అవసరం. ఈ కార్యకర్తలు గ్రామీణ స్థాయి నుంచి పట్టణాల వరకు పార్టీ సందేశాన్ని అందించగల సామర్థ్యం కలిగి ఉన్నారు. వీరికి తగిన ప్రోత్సాహం, బాధ్యతలు అప్పగించడం ద్వారా సోషల్ మీడియా బందాలు మరింత ఉత్సాహంగా పనిచేస్తాయి. సోషల్ మీడియా కమిటీలలో బాధ్యతలు ఇస్తే, ఇది ఇతర కార్యకర్తలకు స్ఫూర్తిగా ఉంటుంది. గుర్తింపు లేని కార్యకర్తలలో నిరాశ పెరిగితే, భవిష్యత్ ఎన్నికలలో సోషల్ మీడియా శక్తి బలహీనపడే ప్రమాదం ఉంది.

భవిష్యత్ వ్యూహం..

తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలు భవిష్యత్తులో మరింత చురుకుగా మారాలంటే, కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ విజయాల ప్రచారం: సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఆకర్షణీయమైన వీడియోలు, గ్రాఫిక్స్ ద్వారా ప్రజలకు చేరవేయాలి.

కార్యకర్తల ప్రోత్సాహం: సోషల్ మీడియా కార్యకర్తలకు రాష్ట్ర స్థాయిలో కమిటీలలో బాధ్యతలు, గుర్తింపు ఇవ్వడం ద్వారా వారి ఉత్సాహాన్ని పెంచాలి.

ప్రత్యర్థులకు సమాధానం: బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా దాడులకు వాస్తవాలతో, వ్యూహాత్మకంగా స్పందించాలి.

స్థానిక సమస్యలపై దృష్టి: గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలను సోషల్ మీడియా ద్వారా హైలైట్ చేసి, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రచారం చేయాలి.

ఎన్నికల ముందు ఎట్ల ఉండే కాంగ్రెస్ సోషల్ మీడియా ఎన్నికల తరువాత ఎట్లా ఉంది కాంగ్రెస్ సోషల్ మీడియా .

# హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ లో రిటర్న్స్ తగ్గుతున్నాయా

హైదరాబాద్, జూన్ 24, హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ లో రిటర్న్స్ తగ్గుతున్నాయా అంటే ఔననే సమాధానమే వస్తోంది. ఎన్ఆర్ఐలు రియల్ ఎస్టేట్ని ఇన్వెస్ట్మెంట్గా చూస్తుంటారు. కాగా, ఒక ఎన్ఆర్ఐ దంపతులు 15ఏళ్ల క్రితం హైదరాబాద్లో అపార్ట్మెంట్ కొనుగోలు చేయగా, ఇప్పుడు వారికి 0.5శాతమే రిటర్నులు వచ్చినట్టు చెబుతున్నారుఎన్ఆర్ఐ దంపతులకు హైదరాబాద్‌లో చేదు అనుభవం! 2010లో హైదరాబాద్‌లో ఒక ఎన్ఆర్ఐ దంపతులు చేసిన రియల్ ఎస్టేట్ పెట్టుబడి నిరాశపరిచే లాభాలతో ముగిసింది. ఆస్తిని అధిక ధరకు విక్రయించినప్పటికీ, అమెరికన్ డాలర్ల పరంగా వారి వార్షిక రాబడి 15 సంవత్సరాల్లో కేవలం 0.5% మాత్రమే ఉందని లెక్కించారు. ఇది వారి అంచనాల కంటే చాలా తక్కువ.రియల్ ఎస్టేట్పై ఫోకస్ చేసిన ఈ ఎన్ఆర్ఐ దంపతులు హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలోని మంత్రీ సెలెస్టియా ప్రాజెక్ట్‌లో 1,198 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న 3బీహెచ్కే అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. వారు 2010లో ఆస్తిలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. తొమ్మిది సంవత్సరాలు ఈఎంఐల ద్వారా బిల్డర్‌కు వాయిదాలలో డబ్బులు చెల్లించారు. 2019 నాటికి, వారు డెవలపర్‌కు రూ.59.34 లక్షలు చెల్లించారు. అదనంగా, వుడ్ వర్క్, మరమ్మతుల కోసం మరో రూ. 5 లక్షలు ఖర్చు చేశారు. దీంతో వారి మొత్తం పెట్టుబడి రూ. 64.34 లక్షలకు చేరుకుంది. కొనుగోలు సమయంలో, ఇది అప్పటి ఎక్స్ఛేంజ్ రేటు ప్రకారం 111,740 డాలర్లు.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ద్వారా అపార్ట్‌మెంట్ వారికి 2019లో, అంటే వారి ప్రారంభ పెట్టుబడి పెట్టిన తొమ్మిది సంవత్సరాల తర్వాత లభించింది. దానిని 2024లో రూ. 90 లక్షలకు విక్రయించారు. అయితే, రూ. 90,000 నుంచి బ్రోకర్ ఫీజులు, రూ. 4.2 లక్షల దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను మినహాయించిన తర్వాత, వారికి రూ. 84.9 లక్షలు (సుమారు 109,090 డాలర్లు) చేతికి అందాయి.అపార్ట్‌మెంట్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత ఐదేళ్ల పాటు దానిని అద్దెకు ఇవ్వడం ద్వారా వారికి రూ. 12 లక్షలు రెంటల్ ఇన్కమ్ వచ్చింది. 30% ఆదాయపు పన్ను- సుమారు రూ. 1.2 లక్షల నిర్వహణ, మరమ్మతు ఖర్చులను మినహాయించిన తర్వాత, వారికి రూ. 7.2 లక్షలు నికర అద్దె ఆదాయం (సుమారు 11,200 డాలర్లు) మిగిలింది.మొత్తంగా, విక్రయం- అద్దె ఆదాయం రెండింటినీ కలిపి, వారికి సుమారు 120,000 డాలర్లు వచ్చాయి. ఇది వారు డాలర్ల పరంగా మొదట పెట్టుబడి పెట్టిన దానికంటే 8,260 డాలర్లు మాత్రమే ఎక్కువ. ఇది డాలర్లలో 0.5% వార్షిక రాబడికి సమానం!నేను లెక్కలు వేసినప్పుడు, అదే డబ్బును ఎస్ అండ్ పీ 500 ఇండెక్స్ ఫండ్‌లో పెట్టి ఉంటే, ఈ రోజు దాని విలువ 210కే డాలర్ల కంటే ఎక్కువగా ఉండేది. ఇది రియల్ ఎస్టేట్‌ను తక్కువ చేసి మాట్లాడటం కాదు, అవకాశ వ్యయం, రూపాయి విలువ తరుగుదలు, భారతదేశంలో ఆస్తి కొనుగోలు చేసేటప్పుడు ఎన్ఆర్ఐలు ఎదుర్కొనే రాజీలను ప్రతిబింబిస్తుంది," అని కొనుగోలుదారు పేర్కొన్నారు.చాలా మంది గృహ కొనుగోలుదారులు హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ నిర్ణయాలను ఫోమో ప్రభావంతో తీసుకోవద్దని హెచ్చరించారు. ఒక రెడ్డిట్ యూజర్.. తొందరపడి కొనుగోలు చేయడానికి బదులుగా, ఎన్ఆర్ఐలు తిరిగి వచ్చిన తర్వాత ఆరు నెలల పాటు అద్దెకు ఉండాలని, వారు కోరుకునే ప్రాంతానికి 5 కి.మీ. పరిధిలో ఉండాలని, తద్వారా ఇతర ఎంపికలను పరిశీలించి, మరింత సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవచ్చని సలహా ఇచ్చారు."నా సోదరుడు, హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు, గాంధీపేట్‌లో ప్రధాన రహదారికి చాలా దగ్గరగా ఫోమో కారణంగా అధిక ధరకు ఒక ఆస్తిని కొనుగోలు చేశాడు. అతను ఇప్పుడు 1.5 సంవత్సరాలుగా దానిని విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాడు, కానీ అతనికి అసలు ధర కూడా రావట్లేదు" అని ఆ యూజర్ రాశారు.లాడర్7 వెల్త్ ప్లానర్స్ ఆర్థిక సలహాదారు సురేష్ సదాగోపన్, ఈ విశ్లేషణపై స్పందించారు. ఈ విశ్లేషణ ఒకేసారి పెట్టుబడి పెట్టినట్లుగా భావిస్తుందని, అయితే వాస్తవానికి, 2010 నుంచి 2019 వరకు ఒక కాల వ్యవధిలో చెల్లింపులు జరిగి ఉండవచ్చని సూచిస్తున్నారు. అటువంటి సందర్భాలలో, వార్షికంగా 0.5% చొప్పున చక్రవడ్డీ రేటును ఉపయోగించి రాబడులను లెక్కించడం మరింత ఖచ్చితమైనదని అభిప్రాయపడ్డారు.గృహ రుణం ఉందా? లేదా? వంటి కీలక వివరాలు లేవని కూడా ఆయన పేర్కొన్నారు. కొనుగోలుదారు రుణం తీసుకున్నట్లయితే, అదనపు వడ్డీ ఖర్చు వాస్తవ పెట్టుబడిని గణనీయంగా పెంచుతుందని, చివరికి ఆస్తిపై ప్రభావవంతమైన రాబడిని లేదా లాభ మార్జిన్‌ను తగ్గిస్తుందని వివరించారు.

# హౌజింగ్ బోర్డు స్థలాలకు రికార్డ్ వేలం

హైదరాబాద్, జూన్ 24, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని హౌజింగ్ బోర్డుకు చెందిన భూముల బహిరంగ వేలంలో మరోసారి రికార్డు స్థాయి ధరలు పలికాయి. గచ్చిబౌలి ప్రాంతంలోని ఒక కమర్షియల్ ప్లాట్‌ను ఏకంగా రూ.33 కోట్లకు కొనుగోలు చేయడానికి ముందుకు రాగా, మరో చోట రూ. 13.51 కోట్లు పలికింది. రెండు ఎంఐజి ప్లాట్లను కూడా సుమారు 4.50 కోట్లకు పైగా వెచ్చించి బహిరంగ వేలంలో దక్కించుకోడానికి పోటీపడ్డారు. అలాగే చింతల్ ప్రాంతంలోని ప్లాట్లను కూడా కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారు. మొత్తం 11 ప్లాట్లను వేలం వేయగా రూ.65.02 కోట్ల మేర ఆదాయం వచ్చిందని హౌజింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, హౌజింగ్ కమిషనర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు.నగరంలోని చింతల్, గచ్చిబౌలి, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వివిధ రకాలైన ప్లాట్లకు సోమవారం నాడు హౌజింగ్ బోర్డు అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. చింతల్ ప్రాంతంలో 266 చదరపు గజాల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాట్లు, గచ్చిబౌలి ప్రాంతంలో కమర్షియల్ ప్లాట్లు, నిజాంపేటలో 413 చదరపు గజాల ప్లాట్లు వీటిలో ఉన్నాయి. కూకట్‌పల్లి కెపీహెచ్‌బీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వంచిన ఈ స్థలాల వేలం పాటలో 55 మంది పాల్గొన్నారని హౌజింగ్ కమిషనర్ పేర్కొన్నారు.గచ్చిబౌలి ప్రాంతంలో 3271 చదరపు గజాల భూములు, చింతల్ ప్రాంతంలో 799.98 చదరపు గజాలు, నిజాంపేటలో 1653 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ప్లాట్లను వేలం వేయగా రూ.65.02 కోట్లు బోర్డుకు ఆదాయంగా వచ్చింది.గచ్చిబౌలి హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న 1487 గజాల కమర్షియల్ ల్యాండ్ ను గజానికి రూ.2.22 లక్షలు చొప్పున సుమారు రూ. 33 కోట్లకు కొనుగోలు చేశారు. ఈ భూములకు చదరపు గజానికి 1.20 లక్షలను ఆఫ్ సెట్ ధరగా నిర్ధారించగా వేలం పాటలో అది 2.22 లక్షలు పలికింది. అట్లాగే ఇదే ప్రాంతంలోని 1200 గజాల పాఠశాల భూములకు ఆఫ్ సెట్ ధర చదరపు గజానికి 80 వేలుగా నిర్ధారించగా, వేలంలో ఆ భూములకు రూ 1.12 లక్షలకు కొనుగోలు చేశారు. ఇక్కడి రెండు ఎంఐజి ప్లాట్లు చదరపు గజం రూ.1.86 లక్షలు, రూ. 1.32 లక్షల ధరలు పలికాయి. ఒక్క గచ్చిబౌలి ప్రాంతానికి సంబంధించిన భూముల ద్వారానే 55 కోట్ల 56 లక్షల 84 వేల మేర ఆదాయం హౌజింగ్ బోర్డుకు సమకూరింది.కుత్బుల్లాపూర్ మండలంలోని చింతల్ ప్రాంతంలోని హౌజింగ్ బోర్డు ఎంఐజీ ప్లాట్లు కూడా అత్యధిక ధరలతో బహిరంగ వేలంలో అమ్ముడు పోయాయి. ఈ ప్రాంతంలో మొత్తం పది ప్లాట్లను వేలం వేయగా వీటిలో ప్లాట్ నెం.113,114,115ల ద్వారానే సుమారు 8.11 కోట్ల మేర ఆదాయం వచ్చింది. నిజాంపేట- బాచుపల్లిలోని నాలుగు ప్లాట్లను సుమారు రూ.70 లక్షలకు వేలం పాటలో కొనుగోలు చేశారు.

# మరో కొత్తరెండు మున్సిపాల్టీలు

హైదరాబాద్, జూన్ 24, ష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపాలిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం, జిన్నారం గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జిన్నారం, ఇంద్రేశం ప్రాంతాలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ఈ ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, జనాభా పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాల నేపథ్యంలో ఈ డిమాండ్ తెరపైకి వచ్చిందిఈ రెండు గ్రామాలు పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. పటాన్ చెరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం. ఇక్కడ అనేక పరిశ్రమలు ఉండటం వల్ల జనాభా పెరుగుదల అధికంగా ఉంది. దీంతో ప్రాథమిక సదుపాయాలు, పట్టణీకరణ అవసరాలు పెరిగాయి. ఈ ప్రాంతాలు హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉండటం, ఇక్కడ పెద్ద ఎత్తున పారిశ్రామిక కార్యకలాపాలు సాగడం, రియల్ ఎస్టేట్ రంగంలో గణనీయమైన వృద్ధి కనిపించడంతో, పట్టణ అవసరాలు గ్రామ పంచాయతీల పరిధిలో తీర్చడం కష్టతరంగా మారింది. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరచడానికి మున్సిపల్ హోదా అవశ్యకతను స్థానిక ప్రజలు, నాయకులు తెరపైకి తీసుకొచ్చారు.మున్సిపాలిటీలుగా మారితే నిధుల కేటాయింపులు పెరుగుతాయని.. తద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్ వంటి సమీప గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారినందున జిన్నారం, ఇంద్రేశం కూడా మున్సిపాలిటీలుగా మారాలని డిమాండ్ బలంగా వినిపించింది. ఈ నేపథ్యంలోనే జిన్నారం, ఇంద్రేశం గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీని కూడా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీల్లో కమిషనర్లతో పాటు వివిధ విభాగాల్లో 316 పోస్టుల భర్తీకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ప్రభుత్వ నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డిమాండ్ నెరవేరిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు గ్రామాలు మున్సిపాలిటీలుగా ఏర్పడటం వల్ల ఈ ప్రాంతాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని, మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు.

# సింగిల్ నెంబర్ ఫర్ ఆల్ సొల్యూషన్స్...

హైదరాబాద్, జూన్ 24, తెలంగాణ రాష్ట్రంలో అత్యవసర సేవలను సమగ్రంగా, వేగవంతంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏకీకృత అత్యవసర నంబర్ 112 అమల్లోకి వచ్చింది. ఈ నంబర్ ద్వారా పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళలు, పిల్లల భద్రత, విపత్తు నిర్వహణ వంటి అన్ని రకాల అత్యవసర సేవలను ఒకే చోట పొందవచ్చు అత్యవసర సేవల కోసం 100, 101, 108 లాంటి టోల్ ఫ్రీ నంబర్లు అందుబాటులో ఉన్నాయి. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ప్రభుత్వ సేవలు ఇంటి నుంచే పొందే అవకాశం కల్పిస్తున్నాయి. ప్రభుత్వాలు. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ సేవలు అందుబాటులోకి తెచ్చింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కొత్త టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులోకి తెచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో అత్యవసర సేవలను సమగ్రంగా, వేగవంతంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏకీకృత అత్యవసర నంబర్ 112 అమల్లోకి వచ్చింది. ఈ నంబర్ ద్వారా పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళలు, పిల్లల భద్రత, విపత్తు నిర్వహణ వంటి అన్ని రకాల అత్యవసర సేవలను ఒకే చోట పొందవచ్చు.గతంలో పోలీసు (100), అగ్నిమాపక సేవలు (101), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181), చైల్డ్ హెల్ప్‌లైన్ (1098), విపత్తు నిర్వహణ (1077) వంటి విభిన్న నంబర్ల ద్వారా అత్యవసర సేవలు అందేవి. ఈ విభిన్న నంబర్లు ప్రజల్లో అయోమయాన్ని సృష్టించేవి. ఈ సమస్యను పరిష్కరించేందుకు, కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ఇఖీూా) కింద 112 నంబర్‌ను ప్రవేశపెట్టింది. ఈ నంబర్ ద్వారా అన్ని అత్యవసర సేవలను 24చీ7 అందుబాటులో ఉంచారు. హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ూఎఅఅఅ) నుంచి ఈ సేవలను సమన్వయం చేస్తారు.112 నంబర్‌కు కాల్ చేయగానే, ఉఖూ ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా కాలర్ లొకేషన్‌ను తక్షణమే గుర్తిస్తారు. దీని ద్వారా సమీపంలోని పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్ లేదా ఇతర సేవలను వేగంగా పంపిస్తారు. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు పవర్ బటన్‌ను మూడు సార్లు వేగంగా నొక్కితే లేదా సాధారణ ఫోన్‌లలో 5 లేదా 9 కీని ఎక్కువసేపు నొక్కితే పానిక్ కాల్ యాక్టివేట్ అవుతుంది. అదనంగా, 112 ఇండియా మొబైల్ యాప్ ద్వారా కూడా అత్యవసర సేవలను పొందవచ్చు, ఇందులో మహిళలు మరియు పిల్లల కోసం 'హఉఊాఋ× ఫీచర్ అందుబాటులో ఉంది, ఇది సమీపంలోని రిజిస్టర్డ్ వాలంటీర్లకు అలర్ట్ పంపుతుంది.

112 నంబర్ ప్రయోజనాలు..

సమన్వయం: బహుళ శాఖల (పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్) మధ్య సమన్వయంతో వేగవంతమైన స్పందన.

సౌలభ్యం: ఒకే నంబర్ ద్వారా అన్ని సేవలు, అయోమయాన్ని తగ్గిస్తుంది.

సాంకేతికత: ఉఖూ ట్రాకింగ్, పానిక్ బటన్, మరియు 112 ఇండియా యాప్ వంటి ఆధునిక సాంకేతికతలు సేవలను సులభతరం చేస్తాయి.

మహిళలు, పిల్లల భద్రత: ాఊఇ టీమ్స్, భరోసా సెంటర్లతో ఏకీకరణ ద్వారా మహిళలు, పిల్లలకు ప్రాధాన్య సేవలు.

సవాళ్లు, భద్రతా ఆందోళనలు

ఫోన్ ట్యాపింగ్ కేసు నేపథ్యంలో, 112 వంటి వ్యవస్థలలో సమాచార గోప్యత భద్రత కీలకం. ఉఖూ ట్రాకింగ్, కాల్ డేటా రికార్డింగ్ వంటివి అధికార దుర్వినియోగానికి దారితీయవచ్చు, ముఖ్యంగా సరైన నిఘా, నియంత్రణ లేకపోతే. ఈ వ్యవస్థను పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి. అదనంగా, ప్రజల్లో 112 నంబర్ గురించి అవగాహన కల్పించేందుకు స్కూళ్లు, కాలేజీలు, సోషల్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు అవసరం.

# ఆర్ ఆర్ ఆర్ కు గ్రీన్ సిగ్నల్

హైదారాబాద్, జూన్ 24, హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ) ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్గా ఈ ప్రాజెక్టును భావిస్తున్నారు. మె?త్తం 350 కి.మీ రహదారిని రెండు భాగాలుగా నిరిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర భాగం పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. టెండర్లు ఆహ్వానించారు. తాజాగా దక్షిణ భాగపై కీలక అప్డేట్ వచ్చింది. రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ ప్రతిపాదనలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రోడ్లు, భవనాల విభాగం రూపొందించిన మూడు ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలోమీటర్ల పొడవైన ఎలైన్‌మెంట్‌కు తుది ఆమోదం లభించింది.మంత్రివర్గం ఆమోదించిన దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ చౌటుప్పల్ ( ఉమ్మడి నల్గొండ జిల్లా) వద్ద ప్రారంభమై, వివిధ ప్రాంతాల గుండా ప్రయాణించి సంగారెడ్డి జిల్లాలో ముగుస్తుంది. ఈ మార్గం అనేక మండలాలను, గ్రామాలను కలుపుతూ వెళ్తుంది. ఇది భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో అభివృద్ధికి దోహదపడుతుంది. ఉత్తర భాగం ఎలైన్‌మెంట్‌కు ఇప్పటికే ఆమోదం లభించింది. ఇప్పుడు దక్షిణ భాగానికి కూడా గ్రీన్ సిగ్నల్ రావడంతో ఆర్ఆర్ఆర్ ప్రాజెక్ట్ మరింత వేగవంతం కానుంది. తదుపరి చర్యలుగా భూసేకరణ ప్రక్రియ, ఆఖఫీ తయారీ, నిధుల సమీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఆర్ఆర్ఆర్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెందడంతో పాటు, రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.హైదరాబాద్ నగరం చుట్టూ రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి రీజనల్ రింగ్ రోడ్డు ఒక కీలక ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ నగరానికి దూరంగా ఉన్న ప్రాంతాలను కలుపుతూ, వివిధ జాతీయ రహదారులను అనుసంధానిస్తుంది. రీజినల్ రింగు రోడ్డు నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ గుండా వెళ్లకుండానే వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణించడం సాధ్యమవుతుంది. ఇది ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. నగరంలోకి వచ్చే భారీ వాహనాల సంఖ్య తగ్గుతుంది, తద్వారా నగరం లోపల ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. రింగ్ రోడ్డు వెంట కొత్త పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాల ఏర్పాటుకు అవకాశం లభిస్తుంది

# శ్రీదేవి థియేటర్ నుండి అమీన్‌పూర్ వరకు రహదారి విస్తరణ పనులను ప్రారంభించనున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**శేర్ లింగం ప్రజాబలం ప్రతినిధి:** చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్‌పూర్ వరకు, రూ. 45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు రేపు తేదీ: 25.06.2025 బుధవారం రోజున, ఉదయం 09:30 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడును.

ముఖ్య అతిథులుగా : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ ఆరెకపూడి గాంధీ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే శేరిలింగంపల్లి. రఘునాథ్ రెడ్డి సీనియర్ నాయకులు చందానగర్ డివిజన్ ప్రజలు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొంటారు

# తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు: రైతులకు

## సి.ఎం. రేవంత్ రెడ్డి బహుమతి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 24:** రైతుల కోసం ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ ఆలోచన చేయలేదని, రైతులను ప్రేమించలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సెక్రటేరియట్ వద్ద ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు.

రైతులు సాగు చేసుకునేందుకు ఈ దేశంలోబహుళార్థక సార్థక ప్రాజెక్టులు నిర్మించింది , రైతుల కోసం ఉచిత కరెంటు, రైతులు పండించే పంటకు మద్దతు ధర, బ్యాంకులు తప్పనిసరిగా రైతులకు రుణాలు ఇవ్వాలన్న నిబంధన పెట్టింది, వ్యవసాయంలో రెట్టింపు దిగుబడులు సాధించేందుకు హరిత విప్లవం వంటి గొప్ప గొప్ప కార్యక్రమాలను ఈ దేశంలో చేపట్టింది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు తప్ప మరే ప్రభుత్వాలు చేయలేదని, రైతులను కాంగ్రెస్ పార్టీ ప్రేమించినంతగా మరే పార్టీ దగ్గరకు తీసుకోలేదని సీఎం అన్నారు. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం అన్నారు. కేవలం తొమ్మిది రోజుల్లో రైతు భరోసా నిధులు 9 వేల కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈరోజు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన సందర్భం అని హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రజా ప్రభుత్వ క్యాబినెట్ సమిష్టి నిర్ణయంతో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు జమ చేశాం అని సీఎం తెలిపారు.



ఈ దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్లాలని, ఈ దేశంలో అద్భుతాలు సృష్టించాలని కలలుగన్న దేశం కోసం ప్రాణాలు అర్పించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సాక్షిగా రైతులు పండుగ చేసుకోవడం సంతోషంగా ఉందని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇరవై ఒక్క వేల కోట్ల రైతుల రుణమాఫీ చేశాం దేశంలోని ఏ ప్రభుత్వము ఈ సాహసం ఇప్పటివరకు చేయలేదు అన్నారు. భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం అని అన్నారు.



10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట అరకొర నిధులు జమ చేసి వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీకే రుణాలు, డ్రిప్పు, స్ప్రింక్లర్ల, మద్దతు ధర, పండిన పంటకు బోనస్, పంట నష్ట పరిహారం వీటన్నిటిని నిలిపివేశారని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేపట్టాం, రైతు భరోసా ఇస్తూ కూడా డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఇస్తున్నాం, పంట నష్టం జరిగితే పరిహారం అందిస్తున్నాం, రైతులకు ఆధునిక యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్నాం రైతుల కోసం కావలసిన అన్ని సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప మరో ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చేయలేదు, చేయబోరు అన్నారు. ఈనెల 16న అగ్రికల్చర్ యూనివర్సిటీలో తొమ్మిది రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్లు జమ చేసి ఈనెల 24న పెద్ద ఎత్తున పండుగ చేస్తామని ప్రకటించాం అన్నట్టుగానే మాట నిలబెట్టుకున్నాం, రైతుల పండుగకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని సిఎం కోరారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రైతు నేస్తం కార్యక్రమాన్ని 8 రైతు వేదిక కేంద్రాలలో నిర్వహించడం జరిగింది. శామీర్ పేట్, సింగాయిపల్లి, కీసర,యాద్గార్ పల్లి, ప్రతాపసింగారం ఘట్కెసర్, మేడ్చల్, మూడుచింతలపల్లి మండలాలలోరైతు వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందులో మూడుచింతలపల్లి మండలంలో రైతు వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ మను చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మందమర్రిలో భూగర్భ గనులను వెంటనే ప్రారంభించాలి

### పోస్ట్ కార్డుల ద్వారా సీ అండ్ ఎండికి టిడిపి వినతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 24:** మందమర్రి మనుగడ కోసం శ్రావణ పెల్లి ప్రాంతంలో రెండు భూగర్భగనులను వెంటనే ప్రారంభించాలని సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్ కి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులు పంపించినట్లు టిడిపి అధ్యక్షుడు వాసాల సంపత్ తెలిపారు. మంగళవారం మందమరి ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో 8 బొగ్గు గనులు నడిచే సమయంలో 6 వేల మంది సింగరేణి కార్మికులు ఈ ప్రాంతంలో పనిచేసే వారన్నారు. ప్రతి కార్మికుని పై చేతివృత్తులు దుకాణదారులు ప్రైవేట్ స్కూల్స్ కులవృత్తులు చేసుకునేవారు వీరందరూ సింగరేణి ఉద్యోగులపై ఆధారపడి జీవించే వారని తెలిపారు. కార్మికుల పిల్లలతో పాటు వారి పిల్లలను కూడా చదివిపించుకుంటూ గౌరవంగా జీవించేవారనీ, కానీ ఇక్కడ సింగరేణి సంస్థ భూగర్భ గనులపై దృష్టి పెట్టకపోవడంతో కేవలం కేకే 5 గని, కాసిపేట 1, కాసిపేట 2 బొగ్గు గనులు మనగడలో ఉన్నాయన్నారు. వివిధ వ్యాపారస్తులు, ప్రైవేట్ స్కూల్స్, భవన కార్మికులు, చాకలి మంగలి, దర్జీ లాంటి కులవృత్తులకు పనులు దొరకడం లేదన్నారు. మందమర్రి ఏరియాలోబొగ్గు గనుల ప్రారంభించాలని సి అండ్ ఎం డి డైరెక్టర్ బలరాం నాయక్ కి పోస్ట్ కార్డు ద్వారా పంపించమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు ఆర్. జయ, సుకన్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు, మహిళా ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య, సామ నాగేష్ రెడ్డి, సత్యనారాయణ, రంగనాథ్, చాట్లపల్లి రాజేష్, జ్యోతి, సామ కవిత, ముల్కల భాగ్యలక్ష్మి, భారతి, అరుణ, సన, రమాదేవి, మమత, దేవి నరసమ్మ, సమ్మక్క, రమాదేవి లు పాల్గొన్నారు.

## స్వదేశానికి

### పెద్ద ఎత్తున ఇండియన్స్

న్యూఢిల్లీ, జైన్ 24, (న్యూస్ పల్స్) ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య టెన్షన్లు తగ్గలేదు. 11 రోజులుగా జరుగుతున్న యుద్ధంతో అక్కడి జనజీవనం భయానకంగా మారింది. జెరూసలెం లాంటి కొన్ని నగరాలైతే ఏ క్షణం ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు . ఇటు.. యుద్ధభూమి నుంచి భారత పౌరులను స్వదేశానికి తరలించే ఆపరేషన్ సింధు కొనసాగుతోంది. ఐదు రోజుల్లో ఇరాన్ నుంచి ఎనిమిది విమానాల్లో 1700 మందికి పైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. 162 మంది భారతీయులు ఇజ్రాయెల్ నుంచి జోర్డాన్ సరిహద్దు దాటి వచ్చారు. టెల్అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంనుంచి బస్సుల్లో భారతీయులను జోర్డాన్‌కి తరలిస్తున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి తీసుకొస్తున్నారు.అటు.. ఇరాన్ నుంచి ఇజ్రాయిల్ నుంచి సొంత రాష్ట్రాలకు వస్తున్నారు తెలుగువారు. ఇప్పటి వరకు ఇరాన్ నుంచి నలుగురు, ఇజ్రాయెల్ నుంచి ఇద్దరు విద్యార్థులు తిరిగివచ్చారు. ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న విద్యార్థులకు తోడుగా నిలబడి అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నారు తెలంగాణ భవన్ అధికారులు. సోమవారం సాయంత్రం నాలుగున్నరకు 291 మందితో ఒక విమానం, రాత్రి పదకొండున్నరకు 165 మందితో ఒక విమానం ఢిల్లీకి చేరుకున్నాయి. ఇందులో వచ్చే మొత్తం 18 మంది తెలుగు విద్యార్థులను స్వస్థలాలకు పంపేందుకు ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉంటే బిహార్ శివాన్ జిల్లాకు ఓ కుర్రాడు ఇరాన్‌లో మిస్సయ్యాడు. ఇంజనీరింగ్ చదువుకున్న పాతికేళ్ల సిరాజ్ అలీ అన్సారీ ఒక పెట్రోలియం కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్‌గా చేరాడు. జూన్ 9న సౌదీ అరేబియా నుంచి ఇరాన్ చేరుకున్నాడు. జూన్ 17న మధ్యాహ్నం తర్వాత అతడితో కమ్యూనికేషన్ తెగిపోయింది. తమవాడి ఆచూకీ చెప్పాలంటూ భారత ప్రభుత్వానికి వేడుకుంటోంది అతడి కుటుంబం.

# మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 24:** ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.

మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు

వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.

పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.

వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు




వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.

రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.

డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.

ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు.

గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు మను చౌదరి, అదనపుకలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ ఓ హరిప్రియ, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### రైతు భరోసా సంబురాలలో పాల్గొన్న

### మేకల మల్లి బాబు యాదవ్ ఎంపీడీవో రవీందర్



**ఇల్లందు ప్రతినిధి జూన్ 24 (ప్రజాబలం)** రైతులను ఆదుకునేది, రైతాంగ విలువలను కాపాడేది రైతు కష్ట సుఖాలలో పాలుపంచుకుని నిత్యం రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% మాత్రమే నిలుస్తుందని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. మంగళవారం నాడు కొండాయిగూడెం రైతు కేంద్రంలో రైతు భరోసా సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సంబు రాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గానీ రాష్ట్రంలో గాని అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, పంటల బీమా పథకం ను కీర్తిశేషులు దివంగత నేత డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం , ప్రారంభించడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నో అక్రమాలు, అవినీతి జరిగి ధనిక రాష్ట్రమును అప్పులపాలు చేయడం వలన, రాష్ట్రం ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా రైతు భరోసా పథకమును ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగ్విజయం గా కేవలం 9 రోజులలో పారదర్శకంగా నేరుగా రైతుల ఖాతాలలో నగదు జమ చేసిందని, ఇలాంటి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు లేదని అధికారులు సైతం మాట్లాడు కుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు 9 వేల కోట్ల రూపాయలు మంజూర య్యాయని, దానిలో భాగంగా కామేపల్లి మండలం కు 11986 మంది రైతులకు 18 కోట్ల 15 లక్షల ఎనిమిది వేల మూడువందల తొంబై ఒక్కటి రూపాయలు రైతు భరోసా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఈ ఓ ఆర్ డి ప్రభాకర్ రెడ్డి, పాటి వెంకటయ్య బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బాదావత్ నాగరాజు, బావ్ సింగ్ దొడ్డ వేణు, ధరావత్ అనురాధ,, శ్రీనివాసరావు శబరి భద్రయ్య, మద్దినేనిరమేష్, వెంకన్న, బండి లక్ష్మీనర్సు, బొమ్మగాని పిచ్చయ్య, ఏఈఓ భాస్కర్ దీపక్, హెచ్ ఓ వేణు మరియు రైతులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి::రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు

**ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి**


**రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు**

**లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు**

**ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**





**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 24:(ప్రజాబలం ప్రతినిధి)**ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు.గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 6881 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని, 6500 దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి 2500 దరఖాస్తులకు నోటీసులు జారీ చేశామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టామని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ కౌన్సిలింగ్ నిబంధనల ప్రకారం అవసరమైన వైద్యులు , స్టాఫ్ నియామకం పూర్తి చేసామని, స్థానికంగా ప్రస్తుతం ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు.

ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వరరావు డిఆర్డిఓ శేషాద్రి జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం డిసిఓ రామకృష్ణ మున్సిపల్ కమిషనర్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం... సీఎం రేవంత్ రెడ్డి

**18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయల వ్యయం**

**రైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి ఎల్లారెడ్డి పేట మండలం బోప్పాపూర్ గ్రామంలో రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్**





**రాజన్న సిరిసిల్ల జిల్లా , జూన్ -24: (ప్రజాబలం ప్రతినిధి)**రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి ఎల్లారెడ్డి పేట మండలం బోప్పాపూర్ గ్రామంలో రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రతి ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, ఆదిలాబాద్ లో గోండు బిడ్డ లు కొమురం భీమ్ జల్ ,జంగల్, జమీన్ నినాదాలతో పశువులు బాసారని అన్నారు. భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని సోనియాగాంధీ ఆశీర్వాదంతో గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. సోనియాగాంధీ ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నేటి ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని అన్నారు. రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. గత పెండింగ్ పెట్టిన 7 వేల 625 కోట్ల రైతు భరోసా బకాయిలను ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే చెల్లించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల పైగా రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు రైతులను రుణాలు నుంచి విముక్తి చేశామని అన్నారు.కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యతలు నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు.ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, నేడు ఆ దోపిడి తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని గత పాలకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పుల పాలు చేశారని అన్నారు. రైతుల పేరుతో గత పాలకులు వేల కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించారని, వారి హయాంలో రాష్ట్రం దివాళా చేసిందని సీఎం విమర్శించారు. గతంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసారని, విద్యార్థులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నోటిఫికేషన్ వాయిదా వేయాలని నిరుద్యోగ యువత ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని , మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, దీనిపై చర్చకు ప్రతిపక్షాలు సిద్ధం కావాలని సీఎం సవాల్ విసిరారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల రూపాయలను దోపిడి చేస్తే తాము ఆ డబ్బును పది మందికి ఉపయోగపడేలా వ్యవసాయం చేసే రైతుల కోసం ఖర్చు చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. అంబానీ ఆదానీలకు పోటీగా మహిళా సంఘాల చే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేసామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని, పాఠశాలలకు అవసరమైన పనులు కూరగాయలు ఇతర సామాగ్రి సరఫరా బాధితులను కూడా మహిళలకు అప్పగించినట్లు సీఎం తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో కృష్ణా, గోదావరి నదుల పై ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. సీతారామ ఎత్తిపోతల పథకం, దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, బీమా, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని అన్నారు.గోదావరి, కృష్ణా నది జలాల పై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీ ను సమావేశ పరుస్తారని అన్నారు. 2016 లో గోదావరి నది బనకచర్ల ప్రాజెక్టు అంకురార్పణ పడితే నేడు తమను విమర్శించడం పద్ధతి కాదని అన్నారు. రైతు ను రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాటాడుతూ, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమాన్ని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర , బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను స్వాతంత్రం వచ్చిన తర్వాత తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకొర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు.లివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని అన్నారు. మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి డిమాండ్ చేశారు. గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో రుణమాఫీ జరిగిందని, అనంతరం సీఎం రేవంత్ హయాంలో రుణమాఫీ జరిగిందని అన్నారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డి.ఏ.ఓ అఫ్జల్ బేగం, తహసీల్దార్ , స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.వైజాగ్ నుండి అనకాపల్లి వెళ్తున్న లారీ ఒక కారును బలంగా ఢీ కొట్టింది. కారులో నలుగు రు వ్యక్తులు ఉండగా అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు.లారీ బ్రేకులు ఫెయి ల్ కారణంగా ప్రమాదం జరిగినట్లు తెలు స్తోంది. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

## చెంగల్ పట్టు ఎక్స్ ప్రెస్ లో దోపిడి దొంగల హల్ చల్

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం కోమలి వద్ద రైలులో దోపిడీ జరిగింది. ముంబయి నుంచి చెన్నై వెళ్తున్న చెంగల్ పట్టు ఎక్స్ప్రెస్ లో దోపిడీ దొంగలు హల్ చల్ చేసారు. ఎస్1, ఎస్2 బోగీల్లో ప్రయాణికుల నుంచి దోచుకున్నారు. కోమలి వద్ద సిగ్నల్ వైర్లు కత్తిరించడంతో ఎక్స్ ప్రెస్ రైలు నిలిచింది. సిగ్నల్ చూపకపోవడంతో నిలిచిన రైలు బోగీల్లోకి దొంగలు చొరబడిన ప్రయాణికులను భయబ్రాంతులకు గురిచేసిరు. అందినకాడికి దోచుకున్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 24 స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున జమ్మికుంట మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైమిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణ కేంద్రంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను అధ్యయనం చేసి ఎక్కడికక్కడ నిర్దిష్ట కార్యాచరణతో ఆందోళన, పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు నిరంతర పోరాటాలు చేయాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించాలన్నారు

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఉద్యోగాలు లేని యువతకు నిరుద్యోగ భృతి కేటాయించాలని డిమాండ్ చేశారు.

యాసంగి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నారు.అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు రేషన్ కార్డు అనుసంధానం చేస్తున్నారు కాబట్టి రేషన్ కార్డు లేనటువంటి అర్హులకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా అనుకూల నిర్ణయాలను స్వాగతిస్తూనే ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పెండింగ్లో ఉన్న రెండవ దఫా దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు తయారు చేస్తుందన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కూల్ గా చేసిందని,కార్మికుల శ్రమను పెట్టుబడుదారులు దోచుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ సామాజిక, ఆర్థిక భద్రతకు విఘాతం కలిగిస్తుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తెస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేసిందన్నారు. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పించకుండా దళారుల దోపిడీకి ఊతమిస్తుందన్నారు. దేశంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోయాయి అన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, దండిగారి సతీష్, చల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాకొద్దు ఈ రోడ్డు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ తొలగించి, సైడ్ లైట్స్ వేయండి.



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, (ప్రజాబలం), రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కేంద్రంలోని వంతడుపుల బైపాస్ రోడ్డులో నిర్మించిన రోడ్డు డివైడర్లకు తొలగించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. డివైడర్లు నిర్మించడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకపోగా, వాహనదారులకు ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి అని, గతంలో ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాలు సాఫీగా వెళ్లి పోయేవని, కానీ డివెండర్ల నిర్మాణం జరిగిన తర్వాత ట్రాఫిక్ జామ్ అవ్వడంతో పాటు, వాహనదారులు ప్రతిరోజు నరకం చూస్తున్నారని, ఇరుకుగా ఉన్న రోడ్ల వలన వాహనదారులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కొందరు వాహనదారులు తమకు ఎదురుగా ఏ వాహనం రావడంలేదని కారణముతో ఇష్టం వచ్చిన రీతిలో విపరీతమైన వేగంతో వాహనాలు నడుపుతున్నారని, గతంలో ఎదురుగా ఒక వాహనం వస్తుంటే ఇంకొక వాహనం మెల్లగా వెళ్లేదని, ప్రస్తుతం వన్ వే కావడం వల్ల ఎదురుగా ఏ వాహనం లేదు, రావడం లేదు అనే కారణంతో కొందరు వాహనదారులు విపరీతమైన స్పీడ్ తో వెళు _న్నారని దీనివల్ల ప్రమాదాలు కూడా జరిగినాయని, వెంటనే రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లు తొలగించి, లైట్లను రోడ్డుకు ఇరు ప్రక్కల అమర్చవలసిందిగా స్థానికులు కోరుతున్నారు. స్మార్ట్ సిటీ అయిన ఉమ్మడి




కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇదివరకే ఉన్న డివైడర్లను, సెంట్రల్ లైటింగ్ తొలగించిన సంఘటన అధికారులకు, రాజకీయ నాయకులకు తెలియదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసి, అవసరమైన పనులు నిర్మాణాలు చేయకుండా అంగు ఆర్భాటలతో సెంట్రల్ లైటింగ్ పెట్టి, కలర్ లైట్స్ వేస్తే మండలం అభివృద్ధి జరిగినట్టెనా అంటూ మండల ప్రజల దుమ్మెత్తిపోస్తున్నారు. మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ లేదు, ప్రభుత్వ ఆసుపత్రి ఉన్న లేనట్టే, ఆస్పత్రిలో ఏనాడు సరియైన మందులు దొరకవు, డాక్టర్లు, సిబ్బంది సరియైన సమయానికి రారు అని, ఇక డ్రైనేజీ వ్యవస్థను అయితే చెప్పనక్కర్లేదని, అవసరం లేని చోట వీధిలైట్లు, అవసరం ఉన్న చోట సీసీ రోడ్ల నిర్మాణం చేసుకోవడం ప్రజలకు అవసరమైన పనులు వదిలిపెట్టి, కేవలం కమిషన్ ల కక్కుర్తి కోసం అవసరంలేని నిర్మాణాలు చేపట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందే స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్




హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జూన్ 24 కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి మరియు ఇన్స్పెక్టర్ రామకృష్ణ లు పూలమొక్కలను అందించి కమీషనర్కు స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డు అందించిన గౌరవ వందనం స్వీకరించారు.

పోలీస్ స్టేషన్ హాజరు ఉన్న సిబ్బంది పరేడ్ను పర్యవేక్షించి, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, కేటాయించబడిన రెయిన్జాకెట్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను పోలీస్ కమీషనర్ ప్రారంభించారు. ఈ కెమెరాలన్నీ పోలీస్ స్టేషన్లోని కమాండ్ కంట్రోల్ రూమ్కు అనుసంధానించబడి 24 గంటలపాటు రికార్డు అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని చోట్ల సీసీ కెమెరాల సంఖ్యను పెంచుతామని జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ వెల్లడించినట్లు కమీషనర్ తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఇన్స్పెక్టర్ రామకృష్ణను పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ (%జజుచీూ%)లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు.తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్




మేనేజ్మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు.

ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. వాటికి గల కారణాలను తెలుసుకొని, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణలతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్.బి.ఐ మేనేజర్ టి. అర్జున్ భూషణ్




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 24:మందమర్రి మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెప్మా స్వయం సహాయక (8)సంఘాలకు 1 కోటి రూపాయలు స్థానిక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా యాపల్ బ్రాంచి ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగింది. ఇచ్చినటువంటి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ఆర్థిక సహాయం బ్యాంకుల తరపున అందిస్తామని బ్రాంచ్ మేనేజర్ సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బ్యాంకు సిబ్బంది మెప్మా టిఎంసి ఏనుగు రఘురాం, మెప్మా ఆర్పీలు సంఘ సభ్యురాలు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో బోధనేతర పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం


## మహిళా అభ్యర్థులు సంబంధిత మండలాల్లో దరఖాస్తు చేసుకోవాలి

## డీఈఓ వినోద్ కుమార్

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ - 24 (ప్రజాబలం ప్రతినిధి)జిల్లాలోని పలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బోధనేతర పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి..

బోయిన్పల్లి కేజీబీవీలో హెడ్ కుక్ (1), చందుర్తి కేజీబీవీలో నైట్ వాచ్ ఉమెన్ (1), ముస్తాబాద్ కేజీబీవీలో అటెండర్ ( 1 ), రుద్రంగి. కేజీబీవీలో అసిస్టెంట్ కుక్(1), వేములవాడ రూరల్ కేజీబీవీ మర్రిపల్లిలో అసిస్టెంట్ కుక్(1), ఎల్లారెడ్డిపేట కేజీబీవీ అల్మాస్పూర్ లో అసిస్టెంట్ కుక్ ( 1), బోయిన్పల్లి టీజీఎంఎస్ బాలికల హాస్టల్ లో అసిస్టెంట్ కుక్ (2), ఇల్లంతకుంట టీజీఎంఎస్ బాలికల హాస్టల్ లో వాచ్ ఉమెన్(1), కోనరావుపేట టీజీఎంఎస్ బాలికల హాస్టల్ లో అసిస్టెంట్ కుక్ (1) ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు తమ తమ మండల కేంద్రాల్లోని విద్యా వనరుల కేంద్రాల్లో ఈ నెల 25 వ తేదీ నుంచి 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ సూచించారు.

# టెంజింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్-2024 అవార్డు


తెలంగాణ ప్రభుత్వం
జిల్లా యువజన మరియు క్రీడల శాఖ
రాజన్న సిరిసిల్ల జిల్లా
తేది: 24-06-2025
పత్రికా ప్రకటన
టెంజింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్-2024 అవార్డు

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 24 (ప్రజా బలం ప్రతినిధి)రాజన్న సిరిసిల్ల జిల్లాలోని యువతీ యువకులకు తెలియజేయునది ఏమనగా సాహస రంగంలో పాల్గొన్న వ్యక్తుల విజయాలను గుర్తించడానికి యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ "టెంజింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డు" (టి ఎన్ ఎన్ ఏ ఏ) జాతీయ సాహస అవార్డులను 2024 ఎంపిక కొరకు ఆన్ లైన్ లో పోర్టల్ (%https://awards.gov.in%/) ద్వారా దరకాస్తులు కోరి యున్నారు.ముఖ్యంగా ఈ అవార్డులు భూమిపై సాహస యాత్రలకు, సముద్రంలో మరియు ఆకాశంలో చేసే సాహసయాత్రలకు ఒక్కొక్కరికి ఒక అవార్డును ప్రదానం చేస్తారు. అదనంగా, సాహస రంగంలో "జీవితకాల సాధన" కూడా ఈ అవార్డును ఇవ్వడానికి నిబంధన చేయబడింది. కావున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని యువతీ యువకులు పైన తెలిపిన సాహస క్రుత్యాలలో విజయం సాదించినవారు "టెంజింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డు" (టి ఎన్ ఎన్ ఎ) 2024 కోసం నామినేషన్లను జూన్ 1 నుండి ఈ నెల జూన్ 30, 2025 వరకు కామన్ అవార్డ్స్ పోర్టల్ (%https://awards.gov.in%/) ద్వారా దరఖాస్తు చేసుకోగలరు. మంత్రిత్వ శాఖలో ఆఫ్లైన్ మోడ్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులు తిరస్కరించబడతాయి. కాబట్టి , ఈ అవార్డు కొరకు దరకాస్తు చేసే అభ్యర్థులు గత మూడు సంవత్సరాలుగా అంటే 2022, 2023 , 2024 సంవత్సరాల్లో సాదించిన సాహస కృత్యాలు గురించి మాత్రమే దరఖాస్తు చేసుకోవలసిందిగా (2022, 2023 , 2024 సంవత్సరాల్లో సాదించిన సాహస కృత్యాలు మాత్రమే పరిగణలోకి తీసుకోబడతాయి) జిల్లా యువజన మరియు క్రీడల శాఖా అధికారి ఎ.రాందాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతు భరోసా ద్వారా 1,24,292 మంది రైతులు.. రూ.145 కోట్ల లబ్ధి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ - 24 (ప్రజా బలం ప్రతినిధి)జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద రూ. 145 కోట్లకు పైగా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ వానాకాలం సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 1,24,292 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.145,24,03,068= 00 డబ్బులు జమ అయ్యాయని పేర్కొన్నారు.

# వర్షాలు పడాలని శ్రీ మల్లన్న గుడిలో నీరు నింపి పూజలు చేసిన గ్రామస్తులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 24 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా,** అందోల్ మండల పరిధిలో గల నేరేడుగుంట, గ్రామంలో వర్షాలు పడాలని ( వరుణుడు కరుణించాలని) గ్రామ ప్రజలు, శ్రీ మల్లన్న స్వామి ఆలయంలో గర్భగుడిని నీళ్లతో నింపి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు, జీవకోటి బ్రతకాలంటే రైతన్న పండించిన పంటలే జీవనాధారం, అలాంటి పంటలు పండాలంటే వర్షాలే కారణమని, వానలు సకాలంలో కురువక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఈ కార్యక్రమాన్ని చేపట్టారు, రైతులకు దేవుడే దిక్కు అందుకు ఆ దేవుడిని నీళ్లతో నింపి పూజలు చేయడం, ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమని, సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ సోషల్ వర్కర్ శ్రీధర్ రెడ్డి, ఆధ్వర్యంలో మల్లన్న గుడిని,నీటి తో నింపి మడుపతి శ్రీకాంత్ స్వామి, తో కలిసి, పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో వారధి శరణప్ప, ముదిరాజ్ సంగెం నాయకులు, సంగెం శంకరయ్య, కోదండ కృష్ణ, మంత్రుల బీరప్ప, నర్సమ్మ, మల్లేశం, చింటూ, సంగెం కృష్ణ, భాను కోదండ, శేఖర్, బుసిరెడ్డిపల్లి మహేష్, చెన్నయ్య, బోయిని విష్ణు, పెద్ద గొల్ల మల్లేశం, గొల్ల శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## రైతు భరోసాలో 1 లక్షా 48 వేల 739 రైతుల ఖాతాలలో నగదు జమ

## జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 24 :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1 లక్షా 48 వేల 739 రైతుల ఖాతాలలో 189 కోట్ల 37 లక్షల 10 వేల 233 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాల్లోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా1 లక్షా 52 వేల 621 మంది రైతులకు సంబంధించిన 198 కోట్ల 96 లక్షల 63 వేల 519 రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని,1లక్షా 48 వేల 739 రైతుల ఖాతాలలో 189 కోట్ల 37 లక్షల 10 వేల 233 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్ స్కీం లన్ని స్కామ్ లే.

### స్థానిక సంస్థల ఎన్నికల కొరకు జిమ్మిక్కులతో ఇందిరమ్మ ఇండ్ల పేరిట ముగ్గులు, రైతుల పేరిట సంబరాలు.

### ఇల్లు రాని నిరుపేదల పక్షాన పోరాటం చేస్తాం.

### 26న మానకొండూరు మండల కేంద్రంలో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

### మానకొండూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం),** ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మానకొండూరు మాజీ శాసనసభ్యుడు డా. రసమయి బాలకిషన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ స్కీం లన్ని స్కాం లేనని, స్థానిక సంస్థల ఎన్నికల కొరకే జిమ్మిక్కులతో ఇందిరమ్మ ఇండ్ల పేరిట ముగ్గులు, రైతుల పేరిట సంబరాలు జరుపుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కమిటీ వేసి కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారని, అర్హులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు రాని నిరుపేదల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసం వస్తారని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ చేతిలో మరోసారి మోసపోవద్దని అన్నారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతూ, నోటీసులు ఇస్తూ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈనెల 26వ తేదీన మానకొండూరు మండల కేంద్రంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇన్చార్జి చైర్మన్ గా ఎన్నికైన గొడుగు తిరుపతిని అభినందించి సన్మానించారు, మండల కేంద్రంలో వంతడుపుల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ మెడికల్ షాప్ ను ప్రారంభించి



అనంతరం పొత్తూరు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ కు విద్యుత్ షాక్ తగలగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, రైతుబంధు అధ్యక్షులు చెరుకు రాజిరెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో చిరక్ స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

హైదరాబాద్ మియాపూర్ లో చిరక్ స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. కొండాపూర్ నుండి మియాపూర్ కు హోండా యూనికాన్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పవన్ కుమార్(43)ను హఫీజ్పేట్ ఫ్లైఓవర్ వద్ద వెనుక నుండి వేగంగా వచ్చి స్కూల్ బస్సు ఢీకొంది. ప్రమాదం జరిగిన వెంటనే బస్సుతో సహా డ్రైవర్ అక్కడి నుండి పారిపోయాడు. ఈ ప్రమాదంలో కింద పడ్డ పవన్ కుమార్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. దాంతో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు మియాపూర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.

# అధికారులు,ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24 :** ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు,రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు కొరకు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కర్ణమామిడి గ్రామంలో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల,గదులు,హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు.ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు,ఏక రూప దుస్తుల అందించాలని తెలిపారు.నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మూత్రశాలలు,తరగతి గదులు,పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,పారిశుద్ధ్య నిర్వహణపై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.బడి బయట ఉన్న పిల్లలు,మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లి దండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

### వైద్య ఆరోగ్య శాఖ లోని కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఎస్పీ తో కలిసి సమీక్షించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ -24 :(ప్రజాబలం ప్రతినిధి)జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్పీ మహేష్ బి గీతే , సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ..డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో కొంతమంది వస్త్ర పరిశ్రమ కార్మికులు మద్యానికి బానిసై అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఇలా జరగకుండా స్థానిక కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ను ఆదేశించారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని



ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు , యువతకు, ప్రజలకు ,విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.

జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్ కు నో చెప్పండి అనే పోస్టర్లు రిలీజ్ చేశారు.

ఐ యాం ఆంటీ డ్రగ్ సోల్జర్ (నేను మాదకద్రవ్యాల వ్యతిరేక సైనికుడిని).అనే పోస్టర్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి అందరూ ఐ యాం ఆంటీ డ్రగ్ సోల్జర్ గా నమోదు చేసుకొని మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ కోరారు.సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24 :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలు అర్హత గల ప్రతి లబ్దిదారుడికి అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి సి.సి.ఎల్.ఎ.కమిషనర్ లోకేష్ కుమార్, వైద్య-ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియాన, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్రావు,గృహ నిర్మాణ శాఖ ఎం.డి. గౌతమ్,ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత ఇసుక సరఫరా, భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం,వానాకాలం వ్యవసాయ సాగులో విత్తనాలు,ఎరువుల నిర్వహణ,వనమహోత్సవం -2025 లక్ష్యసాధన,ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన,సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, టి.బి. ముక్త్ భారత్ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, ఇందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందించడం జరిగిందని, భారీ వర్షాలు ప్రారంభం కాకముందే లబ్దిదారులు ఇండ్ల గ్రౌండ్,మేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని,ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని తెలిపారు.వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మొక్కలను పంపిణీ చేసి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో నిర్దేశించిన 18 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమం 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. పంట సాగులో ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని,అవసరమైన మేరకు జిల్లాల వారీగా కేటాయించడం జరుగుతుందని,మండల ప్రత్యేక అధికారులు ఫర్టిలైజర్ షాపులను సందర్శించి నిల్వలు, విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 1 లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా లక్ష్యం నిర్దేశించడం జరిగిందని,పంట లాభంపై రైతులకు అవగాహన కల్పించి సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా మొదటి విడతలో రాష్ట్రంలోని 4 జిల్లాల్లో 4 మండలాలను ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని,2వ విడతలో ఉమ్మడి జిల్లాలో ఒక మండలం చొప్పున,3వ విడతలో అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, ఇందులలో 2 లక్షల 48 వేల సాదాబైనమా దరఖాస్తులు రాగా,ఆర్.ఓ.ఆర్. సమస్యలు,పట్టాల మార్పిడి వంటి వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా వంటి విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని,ఫ్రైడే డ్రైడే, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు,వసతిగృహాలు, మున్సిపాలిటీలు ఇతర అన్ని ప్రాంతాలపై దృష్టి సారించాలని, వ్యాధుల ప్రభావిత ప్రాంతాలలో ఫాగింగ్,ఆయిల్ బాల్స్ పిచికారీ చేయాలని తెలిపారు.టి.బి,ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలలో ప్రభావిత ప్రాంతాలలో 100 రోజుల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి చికిత్స అందించాలని తెలిపారు.టి.బి. నివారణలో భాగంగా నిరంతరం పర్యవేక్షిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.రాష్ట్రంలోని 34 ప్రభుత్వ వైద్య కళాశాలలను పర్యవేక్షణ కమిటీ సభ్యులు సందర్శించి స్థితిగతులను పరిశీలిస్తారని,రోగుల సంక్షేమం, విద్యా సంవత్సరం అంశాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. శాఖల వారిగా రోజు వారీ కార్యక్రమాలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు, ప్రముఖుల సమావేశాలలో మొదటగా చెట్లు నాటే కార్యక్రమం ప్రారంభించాలని,అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు ఎక్కువగా నాటి జంతువులకు ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. "ఏక్ పేడ్ మా కే నామ్"లో భాగంగా పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ,ఖాళీ స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలని,సకాలంలో నీటిని అందించాలని, టి.జి.ఎఫ్.ఎం.ఐ.ఎస్. వెబ్సైట్లో జియో-కోఆర్డినేట్ చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వివిధ భూ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,రికార్డులతో సరి చూసి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వన మహోత్సవం క్రింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సాధించేలా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వానాకాలం సీజన్ లో విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించే విధంగా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వానకాలం సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్,జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్రజ్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని కలెక్టర్కు వినతిపత్రం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), తేదీ 24-06-2025** మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల, కళాకారుల వైపున రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను, ఉద్యమ కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, సంక్షేమ పథకాలలో ఇందిరమ్మ ఇళ్లలో రాజీవ్ యువ వికాస పథకంలో 20% తెలంగాణ ఉద్యమకారులకు, కళాకారులకు కేటాయించాలని, తెలంగాణ సాంస్కృతిక సారథిలో 1000 మందికి ఉద్యోగాలు కేటాయించాలని, అర్హులైన ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారులకు, కళాకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, వృద్ధ ఉద్యమ కళాకారులను, ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గౌరవించి నెలకు 25వేల గౌరవ వేతనం ఇవ్వాలని, జూన్ 2న ఆగస్టు 15న జనవరి 26న ఉద్యమకారులను గుర్తించి ఉద్యమ కళాకారులను గుర్తించి గౌరవ సత్కారం చేయాలని, ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు ప్రమాద బీమా ఐదు లక్షలు అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, ప్రాచీన కలలను కనుమరుగు కాకుండా సాంస్కృతిక జానపద అకాడమీ ఏర్పాటు చేయాలని, ఆయన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ వెంగళ శ్రీనివాస్, మాన్వాడ లక్ష్మీనారాయణ, జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి సోరపుల లక్ష్మీరాజం, కంకణాల అంజయ్య, పుల్కం లచ్చయ్య, వివిధ రంగాల కళాకారులు, పాల్గొనడం జరిగింది.

## ఇరాన్ పై అమెరికా దాడులకు నిరసనగా వేములవాడలో సిపిఐ ఆందోళన.

### ప్రపంచ శాంతిని కాపాడేందుకు ఐక్యరాజ్యసమితి తక్షణమే జోక్యం చేసుకోవాలి, సిపిఐ కదారి రాములు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఇరాన్ పై అమెరికా దాడులను ఖండిస్తూ మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ( సిపిఐ ) పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఒక సార్వభౌమాధికారం గల దేశంపై అణు బాంబులు ఉన్నాయని నెపం చూపిస్తూ అమాయక ప్రజల ప్రాణాలు తీస్తూ, ప్రజల ఆస్తులను బాంబులతో ధ్వంసం చేయడం తీవ్రమైన నేరమని, దీనిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి దాడుల వల్ల మధ్యప్రాచ్యంలో తీవ్ర ఘర్షణ వాతావరణం, అభద్రత, అశాంతి నెలకొంటున్నాయి అని తెలిపారు. అంతేగాక ప్రపంచ శాంతిని కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం, ఐక్యరాజ్యసమితి తక్షణమే జోక్యం చేసుకొని, అమెరికా దాడులను ఆపాల్సిన అవసరం ఉందని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి కదారి రాములు, పట్టణ కార్యదర్శి ఎల్లా దేవరాజు, గాజుల పోశెట్టి, అడ్డూరి దేవయ్య, రాజన్న, విక్రమ్, నరేష్, కోరెపు క్రాంతి, పెంట మల్లేశం, పెంబర్ రాజు, రఘు తదితర నాయకులు పాల్గొన్నారు.

## చంద్ర ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 10 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సత్కారం.

### యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి, బోయినపల్లి ఎస్సై.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** బోయినపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగాపూర్ లో మంగళవారం రోజున చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు ఎస్. నందిని, అభినవి, పిల్లలకు మరియు పాఠశాల యాజమాన్యంకు షీల్డ్, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బోయినపల్లి మండల ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చక్కని విద్యను అందిస్తున్నారని మెరుగైన ఫలితాలు వస్తున్నాయని పిల్లలు పట్టుదలతో చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అలాగే పిల్లలు డ్రగ్స్కు అలవాటు పడవద్దు అని, గుట్కాలు, మందు, సిగరెట్లు మొదలగు వాటికి దూరంగా ఉండాలని క్రమశిక్షణతో చదువుకోవాలని ఆయన కోరారు. బోయినపల్లి మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో డిజిటల్ విద్యను అందిస్తున్నారని విద్యార్థులు అందరు ప్రభుత్వ బడులలో చేరి బడులను బలోపేతం చేయాలని పిల్లల తల్లిదండ్రులు అన్ని విధాల సహకరించి మన ఊరి ప్రభుత్వ బడులకే పిల్లలను పంపించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్, బోయినపల్లి ఎస్సై,చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ చెన్న మాధవుని రామరాజు, ప్రధానోపాధ్యాయుడు శ్రావణ్ ఉపాధ్యాయులను గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% సాధించడం పట్ల అభినందనలు తెలుపుతూ ప్రతి సంవత్సరం కూడా 100% పదవ తరగతిలో ఫలితాలు సాధించాలని కోరారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు డి. శ్రీహరి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆలరించాయి.

## యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

### డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.
### విద్యార్థుల కదలికలపై అధ్యాపకులు నిఘా ఉంచాలి.
### డ్రగ్ అవేర్నెస్ వీక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి సూచనలు.






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** " నషా ముక్త్ భారత్ అభియాన్ " కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కో టిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రగ్ అవేర్నెస్ వీక్ ని పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యా సంస్థ ( బాలుర), మైనార్టీ గురుకుల విద్యా సంస్థ ( బాలుర ) లో వేములవాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులతో మాదకద్రవ్యాల నివారణ పై, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యకర జీవితానికి " స్మోకింగ్ వద్దు, మద్యపానం వద్దు, మాదకద్రవ్యాలు వద్దు ". అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థుల కదలికలపై నిరంతరం అధ్యాపకులు నిఘా ఉంచాలని సూచించారు. పాఠశాలలో ఏమైనా డ్రగ్స్, గంజాయి వంటి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆమె సూచించారు. సమాజ వినాశనానికి దారి తీసే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఎస్పి శేషాద్రి ని రెడ్డి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా - అవగాహన వారోత్సవాలలో భాగంగా డ్రగ్స్ కు సంబంధించిన నినాదాలు వ్రాత పరీక్ష నిర్వహణ.

### విద్యార్థులచే డ్రగ్స్ కి వ్యతిరేకంగా క్లాంపింగ్ వ్యాయాయం - వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా - అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు విద్యార్థుల చే డ్రగ్స్ కు సంబంధించిన స్లొగన్స్ ( నినాదాలు) వ్రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. అలాగే వారిచే డ్రగ్స్ కి వ్యతిరేకంగా క్లాంపింగ్ వ్యాయామం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై అంజయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు చాక్లెట్లు తీసుకోకూడదని, ఏదైనా సమాచారం తెలిస్తే 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రుద్రంగి మండలానికి వైకుంఠ రథాన్ని అందజేసిన బండి సంజయ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రుద్రంగి మండలానికి వైకుంఠ రథం అందజేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపిన బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా రుద్రంగి బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణవత్తుల వేణు ఆధ్వర్యంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్, సీనియర్ నాయకుడు పడాల గణేష్ మాట్లాడుతూ రుద్రంగిలోని స్మశాన వాటిక గ్రామానికి దూర ప్రాంతంలో ఉందని, ఎవరైనా చనిపోతే అంతక్రియలు చేయడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి వైకుంఠ రథాన్ని అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన అదే సిసి రోడ్డు పనులకు మళ్లీ స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రుద్రంగి లో నిర్మించే సీసీ రోడ్లు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ బియ్యం అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులేనని రుద్రంగి బీజేపీ నాయకులు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. నిరుపేదలకు ఇవ్వాల్సిన పథకాన్ని ఆర్థికంగా ఉన్న వారికి ఇస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కూరగాయల మార్కెట్ కేంద్రమంత్రి బండి సంజయ్ నిధులతో నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే తన ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి చేయడం లేదని కేంద్ర ప్రభుత్వ నిధులతో చేస్తున్నాడని రుద్రంగి ప్రజలు గ్రహించాలని కోరారు.

## నార్కోటిక్ డాగ్ చే ఆస్మికతనికి

### గంజాయి సేవించిన విక్రయించిన నేరం లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 24 :** గంజాయి,డ్రగ్స్ సేవించిన విక్రయించిన నేరం,యువత గంజాయికి అలవాటు పడకూడదని చాలా డేంజర్ అని సీఐ రమణమూర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని బస్ స్టాండ్,ఉత్కూర్ చౌరస్తా,రద్దీ ప్రాంతాల్లోపోలీసుల ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్(గంజాయి,డ్రగ్స్ గుర్తించే ప్రత్యేక శునకం) తో సిఐ,ఎస్సై,పోలీస్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...గంజాయి రహిత రాష్ట్రం గా మన తెలంగాణను ఉంచేందుకు పోలీస్ శాఖ,ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. నేటి నుండి రాత్రి పగలు ప్రత్యేకంగా అనుమానం ఉన్న ప్రాంతాల్లో సోదాలు చేయడం జరుగుతుందన్నారు. గాంజా కేసులో ఒక్కసారి ఇరుక్కుంటే జీవితంలో ముందుకు సాగలేమని ప్రతి ఒక్కరు ఇట్టి విషం గమనించాలన్నారు. గంజాయి సేవించేవాళ్లు ఉన్నట్లు తెలిసిన,గాంజా సరఫరా చేసే వారి వివరాలుతెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై గోపతి సురేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతకుంట లో 300 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగుల పంపిణీ.

### ఆధ్యా గోలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోలిమోహన్ సహకారంతో స్కూల్ బ్యాగుల వితరణ.

### కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్య ప్రమాణాలకు తోడ్పాటు - ఫౌండేషన్ సభ్యుడు గోలి దేవయ్య.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యా ప్రమాణాలు అందించేందుకు ఆధ్యా గోలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోలీ మోహన్ సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తుందని ఫౌండేషన్ సభ్యుడు గోలి దేవయ్య అన్నారు. మంగళవారం రోజున జగిత్యాల జిల్లా, కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 300 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేసి ఫౌండేషన్ను విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామస్తులు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా గోలి దేవయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా గొప్ప కలలు కంటూ, కృషితో అవి నెరవేర్చే ధైర్యం కలిగి ఉండాలి, తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయడానికి చిన్ననాటి నుంచి గొప్ప లక్ష్యాలని ఏర్పరచుకొని ముందుకు సాగాలి అని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ స్కూల్ బ్యాగుల పంపిణీకి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ గోలి మోహన్ కు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య, మాజీ సర్పంచ్ కోకాపేట రాజేశ్వరి, సత్యనారాయణ, రమాదేవి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఫౌండేషన్ సభ్యులు రేషన్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం సంక్షేమం కోసం కృషి చేస్తాం

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాబలం ప్రతినిధి జూన్ 24**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జమ్మికుంట మండల కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి నియామాకపు ఉత్తర్వులు అందజేశారు. జమ్మికుంట మండలం ఉపాధ్యక్షులుగా యామ రవీందర్, బొమ్మకంటి రవీంద్రాచారిని ప్రధాన కార్యదర్శిగా పాకాల మల్లారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం విశేష కృషి చేస్తుందని అన్నారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయత్వంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతమవుతుందని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గౌరవించాలని అన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఉద్యమకారుల ఫోరం నిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ అమలు చేయాలని, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు ఇవ్వాలని, దీనికోసం వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టఫ్ ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, టఫ్ రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, మండల అధ్యక్షులు పొట్టాల మల్లేష్, టౌన్ అధ్యక్షులు మారపల్లి అంజన్న, బొమ్మకంటి రవీంద్రాచారి, పాకాల మల్లారెడ్డి,మొగిలి, మల్లయ్య, పవన్, జావేద్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొనగంటి రాజుకు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ లో గోల్డ్ మెడల్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జూన్ 24** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన పొనగంటి రాజు ఐస్లాండ్ వారు నిర్వహించిన యువర్ ఫోటో వరల్డ్ లో తన ప్రతిభను కల్పించగా గోల్డ్ మెడల్ సాధించారు. ఈ యొక్క కాంపిటీషన్ లో ప్రపంచవ్యాప్తంగా 18 దేశాల నుండి 550 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొనగా తనకు గోల్డ్ మెడల్ రావడం ఎంతో సంతోషంగా ఉందని రాజు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో తనదైన శైలిలో ఫోటోషూట్స్ చేసి రకాల ఫోటోలను తన కెమెరాలో బంధించి వివిధ దేశాల నుండి ప్రశంస పత్రాలు గోల్డ్ మెడల్ సాధించి జమ్మికుంట పట్టణాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన రాజుకు పలువురు ఫోటోగ్రాఫర్లు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదిన వేడుకలు..



**కూకట్ పల్లి (ప్రజబలం ) జూన్ 24 :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదిన వేడుకలు మంగళవారం వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు కోటగడ్డ శ్రీనివాస్, పంతం వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీ విజయశాంతిని వారి నివాసంలో కలిసి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో, మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com